తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
11 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# నెలన్నర రోజులలో ఓదెల ఆలయ అభివృద్ధికి
# మాస్టర్ ప్లాన్ తయారీ

**ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి/ఓదెల,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
నెలన్నర రోజులలో ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి, సీతారామ స్వామి ఆలయాలను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆలయానికి సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.ఆలయంలో దర్శనం, వివిధ పూజలకు సంబంధించిన టికెట్ ఆన్ లైన్ చేయాలని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ రాబోయే రోజులలో భక్తులకు అన్ని రకాలుగా సౌలభ్యంగా ఉండే విధంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆలయానికి 500 మీటర్ల పరిధి వరకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ని కోరారు. దేవాలయానికి సంబంధించి రోడ్డు, అతిథి గృహం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఓదెల ఆలయానికి 4 లైన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని అన్నారు. గతంలో తన హయాంలో దేవాలయానికి విద్యుత్ సరఫరా మొదలగు అభివృద్ధి పనులు చేశామని ఆయన గుర్తు చేశారు.భూ సమస్యల పరిష్కారానికి చర్యలు అనంతరం జిల్లా కలెక్టర్ ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని, అదే ఆవరణలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో భూ భారతి చట్టం కింద నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల సకాలంలో విధులకు హాజరు కావాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుప్రియ, ఆలయ ఈఓ సదయ్య, ధర్మకర్తల మండలి చైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తహసీల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో తిరుపతి,సంబంధితఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీలి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలను పెద్దపల్లి జిల్లా పరిధిలో ఘనంగా చేసేందుకు పక్కా కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.మన జిల్లాలో గోదావరి నది పుణ్య స్నానాలు ఎక్కడ జరుగుతాయి, ప్రస్తుతం అందుబాటు లో ఉన్న స్నాన ఘాట్ ల సంఖ్య, నూతనంగా స్నాన ఘాట్ నిర్మాణ ప్రతిపాదనల తయారీ అంశాల పై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.గతంలో పెద్దపల్లి జిల్లాలో సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సమ్మక్క సారలమ్మ జాతర గోదావరిఖని, మంథని గౌతమేశ్వర ఆలయం, సమ్మక్క సారలమ్మ జాతర గోలివాడ ,ప్రాంతాలలో స్నానాల ఘాట్లతో పుష్కర స్నానాలు జరిగాయని కలెక్టర్ తెలిపారు.గోలివాడ స్నానాల ఘాట్ దెబ్బతిన్నందున నూతన ఘాట్ నిర్మాణం, గౌతమేశ్వర ఆలయం వద్ద ప్రస్తుతం ఉన్న స్నానాల ఘాట్ కు అదనంగా మరో ఘాట్ సురబండేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. గత పుష్కరాల సమయంలో వచ్చిన భక్తుల సంఖ్య, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఎంత మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారో అంచనా వేస్తూ దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, గోదావరిఖని ఏసిపి రమేష్, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా ఇవ్వకుండా రైతులను అరిగోస పెడుతుంది

- ✧ రైతులకు యూరియా సరఫరా చేసేవరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుంది
- ✧ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి,సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో అందించాల్సిన యూరియా ఇవ్వకుండా అరిగోస పెడుతుందని పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని కోరుతూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి కమాన్ వద్దకు ర్యాలీ నిర్వహించి, కమాన్ వద్ద పెద్ద ఎత్తున రైతులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులందరూ కలిసి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు పెద్ద ఎత్తున వెంటనే యూరియా ఇవ్వాలని, సన్నబడ్లకు చెల్లించాల్సిన బోనస్ వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా ఇవ్వమని అడిగితే నానారకాలుగా, రైతులను అవమానించే విధంగా మాటలు మాట్లాడుతున్నారు అని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ తరఫున,పెద్దపల్లి నియోజకవర్గం రైతులందరి తరఫున దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని రైతుల కోరిక మేరకు సరిపడ యూరియా వెంటనే సప్లై చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళ భద్రతకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి
## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
మహిళ భద్రతకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళల భద్రత పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం జిల్లాలో పనిచేస్తున్న సఖి సెంటర్, భరోసా సెంటర్, మహిళా పోలీస్ స్టేషన్లు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. భరోసా సెంటర్ కు వచ్చే పోక్సో కేసులను తప్పకుండా సఖి కేంద్రం దృష్టికి తీసుకొని వచ్చి బాధిత మైనర్ బాలికలకు అవసరమైన అన్ని రక్షణ చర్యలు కల్పించాలని ఆయన కోరారు.సఖి సెంటర్ కు, పోలీస్ స్టేషన్ కు ఎక్కువ శాతం గృహ హింస కేసులు వస్తున్నాయని, కాబట్టి మహిళా పోలీస్ స్టేషన్, సఖి కేంద్రం ఒకే విధమైన కేసులు పర్యవేక్షించే ఎప్పుడూ కలిసి పని చేయాలని కలెక్టర్ కోరారు. మహిళా పోలీస్ స్టేషన్ లో ఇద్దరు పోలీసు అధికారులు ఎక్కువ కేసులు డీల్ చేయడం కష్టమని సఖి సెంటర్లు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే కేసులలో సఖీ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని, ప్రతి కేసును ఆరు నెలలపాటు ఫాలో అప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెల అన్ని వింగులు సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, బాధిత మహిళలకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లో మహిళలకు సంబంధించి నమోదయ్యే ఎఫ్ ఐ ఆర్ వివరాలు భరోసా వారి నుండి సేకరించి బాలల రక్షణ విభాగం కు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఏసీబీ కృష్ణ, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవు తేదీ మార్చాలని పీఓకు వినతి



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** దసరా సెలవు తేదీ మార్చాలని, లాభాల వాటా వెంటనే ప్రకటించాలని ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ యాజమాన్యాన్ని కోరారు. బుధవారం ఓసీపీ-1 సైట్ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి రాజశేఖర్‌కు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి ఉండడం వలన కార్మికులు దసరా పండుగను జరుపులేకపోతున్నారని వెంటనే తేదిని మార్చాలని కోరారు. కాగా సీఎంపిఎఫ్ చిట్టిలను పాత పద్ధతిలోనే ఇవ్వాలని, మారుపేర్ల సమస్యలు వెంటనే తీర్చాలని, పలు కారణాల వలన డిస్మిస్ అయిన కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలన్నారు. మహిళా కార్మికులకు ప్రత్యేక టాయిలెట్స్ తో కూడిన రెస్టు రూములు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని, సిపిఆర్ఎంఎస్ కార్డు పరిధి 20 లక్షలకు పెంచాలని, వాడుకున్న వైద్య ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. విజిలెన్స్ కేసులను వెంటనే పరిష్కరించాలని, ఏరియా ఆసుపత్రిలో నాణ్యమైన మందులు ఏర్పాటు చేయాలని, రెఫరల్ సిస్టాన్ని మార్చాలని, అన్ని వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు నియమించాలని, మెడికల్ బోర్డును యధావిధిగా కొనసాగించాలనే పలు సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ప్రభాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజన్న, సతీష్, జక్కుల చంద్రయ్య, రమేష్, ఈ. నాగరాజు, టి కుమారస్వామి, అన్వర్, వలి, దాసు, ఓదెలు, కొమురయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రెస్క్యూ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచాలి

## పోటీల్లో మహిళలు పాల్గొనడం అభినందనీయం

## డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఏం. సావర్కర్



**యైటీంక్లయిన్ కాలని సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** రెస్క్యూ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచాలనిడైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఏం. సావర్కర్ రెస్క్యూ సభ్యులకు సూచించారు. బుధవారం మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు రెండు రోజులపాటు నిర్వహించనున్న 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు అట్టహాసంగా ప్రారంభించారు. డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రీజియన్-1 సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ చీఫ్ జడ్జీగా ఉమేష్ ఏం. సావర్కర్ హాజరై ముందుగా మైన్స్ రెస్క్యూ జండాను ఆవిష్కరించి, రెస్క్యూ సభ్యులచే గౌరవ వందనాన్ని స్వీకరించి పరిచయం చేసుకున్నారు. ఆనంతరం పోటీలకు సంభందించిన డ్రా తీసి, పోటీలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పోటీలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని ముఖ్య అతిథి ఉమేష్ ఏం. సావర్కర్ అన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సభ్యులను ఎంపిక చేసి నాగ్ పూర్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, ఎలాంటి ఒత్తిడికి లోనూ కాకుండా టిమ్ సభ్యులు తమ యొక్క ప్రతిభను కనబరచాలని, ఈ పోటీలలో మొట్టమొదటి సరిగా మహిళా టీములు పాల్గొనడం జరుగుతుందని డైరెక్టర్ (పీపీ) . కె. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పోటీలకు కిషోర్ కుమార్ డి. డిడిఏంఎస్ మైనింగ్, దిలీప్ కుమార్ డిడిఏంఎస్, మెకానికల్, షేక్ నాగుల్ మీరా డిడిఏంఎస్ ఎలక్ట్రికల్, సనత్ కుమార్ డిడిఏంఎస్ మైనింగ్, కే.ప్రేమ్ కుమార్ డిడిఏంఎస్ మైనింగ్, కమలేశ్ కుమార్ వర్మ డిడిఏంఎస్ మైనింగ్, కోమల్ చౌదరి డిడిఏంఎస్, ఎలక్ట్రికల్, అనికేత్ సింగ్ డిడిఏంఎస్ మెకానికల్, సుదీర్ కుమార్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమములో ఎన్.నాగేశ్వర్ రావు, డిఎంఎస్ హెచ్ఆర్2 డా. జార్జ్ జాన్ ఏడిఏంఎస్ (ఓహెచ్) జిఎం సేఫ్టీ కార్పోరేట్ చింతల శ్రీనివాస్, ఆర్జీ-3 జీఎం సుధాకర రావు, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, జిఎం సేఫ్టి ఆర్జీ రీజియన్ మధుసూదన్, ఆర్జీ-2 ఏరియా అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ మాలోత్ రాముడు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ వైవి.రావు, సిఏంఓఏఐ సంఘం అధికారి నర్సింహులు, ఐఎన్‌టీయూసీ కార్యదర్శి ఆరెపల్లి శ్రీనివాస్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, ఎస్ఓటుజిఎం ఎస్.సంతోష్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ గంట రాజేందర్ రెడ్డి, డిజిఎం (పర్సనల్) పీ. అరవింద్ రావు, డీజీఎం (ఐఈడీ) మురలీకృష్ణ, మెడికల్ ఆఫీసర్స్, ఇతర ముఖ్య అధికారులు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలి



**గంభీరావుపేట సెప్టెంబర్ 10(జనంసాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలం లో మున్నూరు కాపు సభ్యత్వ నమోదు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు, ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ తెలంగాణలోని వంద సభ్యత్వాలు మొట్టమొదలుగా పూర్తి చేసి హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో అందజేశారు, రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు మాట్లాడుతూ మొదటగా సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు, అన్ని సంఘాల తో మున్నూరు కాపులను ఏకతాటిపై తీసుకురావాలని, స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చాటాలని దానికి గాను కృషి చేయాలని తెలిపారు, మున్నూ రుకాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. మున్నూ రుకాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తాననిమున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి. మండల రాష్ట్ర జనాభాలో 24 శాతం ఉన్న మున్నూరుకాపు కులస్థులు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో మగ్గుతున్నారని అన్నారు. బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి వేల కోట్ల రూపాయల ఆర్థికసాయం చేస్తుండగా మున్నూ రుకాపులకు ఆర్థికసాయం లేదని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో కాపులలందరినీ ఏకతాటిపై తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పురుషోత్తం పటేల్ తో పాటు, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మ పటేల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్, గంభీరావుపేట ఆదర్శ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు సిరిపురపు రవి, పటేల్ చత్రపతి శివాజీ మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ పటేల్, వేషాల చిన్న రామచంద్రం పటేల్, కొట్టే వెంకటేష్ పటేల్, కమటం శ్రీలత, పటేల్, శైలజ పటేల్ కుల బాంధవులు పాల్గొన్నారు

# టీబీజీకేఎస్ ద్వారనే సింగరేణి కార్మిక హక్కులు పరిరక్షించబడతాయి



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా మాత్రమే సింగరేణి కార్మిక హక్కులు పరిరక్షించబడతాయని టీబీ జీకేఎస్ డివిజన్ ఉపా ధ్యాక్షుడు ఆయిలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషి భవన్‌లో కార్మికులను కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత గుర్తింపు కార్మిక సంఘంగా టీబీజీకేఎస్ సంఘం 70కి పైగా హక్కులను సింగరేణి కార్మిక వర్గానికి సాధించి పెట్టడం జరిగిందన్నారు. దీనిలో ముఖ్యంగా కారుణ్య నియామకాలు, సర్వీసులో ఉండి చనిపోయిన కార్మిక కుటుంబానికి మ్యాచింగ్, కార్మికుని తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 1శాతం విద్యుత్ చార్జీల రద్దు, ఏసీలకు ఉచిత విద్యుత్ కనెక్షన్, లాభాల వాటా 16 నుండి 32 శాతం పెంపు, 10 లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగి చెల్లింపు, కోల్ ఇండియాలో లేని 18 రకాల హక్కులను కూడా అదనంగా సాధించడం జరిగిందన్నారు. కానీ గత గుర్తింపు సంఘం ఎన్నికలలో ఎఐటియుసి 47 హామీల మేనిఫెస్టో, ఐఎన్టీయూసీ 36 హామీల మేనిఫెస్టో విడుదల చేసి కార్మికులను మభ్యపెట్టి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచి ప్రధానమైన ఏ ఒక్క హక్కు కూడా 21నెలల కాలంలో సాధించలేకపోయాయని విమర్శించారు. కార్మికులపై యాజమాన్యం పని భారం పెంచుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న మాట్లాడడం లేదని, సింగరేణి బకాయిలు 43 వేల కోట్లకి పెరిగిపోయిన మాట్లాడడం లేదని, కారుణ్య నియామకాలు నిలిచిపోయిన పట్టించుకునే పరిస్థితిలో లేవని ఇటువంటి కార్మిక సంఘాల వైఖరిని కార్మిక వర్గం గమనించాలని కోరారు. రాబోయే కాలంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మిక సమస్యల పరిష్కారంపై యాజమాన్యంపై ఒత్తిడి పెంచే క్రమంలో ఆందోళన కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. ఆయన వెంట కేంద్ర కమిటీ నాయకులు బేతి చంద్రయ్య, అబ్బు శ్రీనివాసరెడ్డి, మామిడి తిరుపతి, మార్క్ నరేష్, మహేందర్, సురేష్, రాకేష్, లక్ష్మణ్ ఉన్నారు.

# చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా :విగ్రహ ఆవిష్కరణ



**మెట్ పల్లి, సెప్టెంబర్10,(జనం సాక్షి )**మెట్ పల్లి మండలం బండలింగపూర్ గ్రామంలోని చాకలి ఐలమ్మ 40 వర్ధంతి ని పురస్కరించుకొని విగ్రహన్ని బుధవారం ఆవిష్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా సంజయ్ మాట్లాడుతూతెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవం, ధైర్యం, పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవ నారి చాకలి ఐలమ్మ అని తెలిపారు.భూస్వాముల అణచివేతకు ఎదురొడ్డి, రైతుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆమె వీరోచిత గాథ ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు.సమానత్వం, న్యాయం కోసం ఆడపిల్ల కూడా అణగరలేదని నిరూపించిన అరుదైన యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని,సమాజంలో సమానత్వం నెలకొల్పడం, బలహీన వర్గాల కోసం ఐలమ్మ పోరాటం మనకు ఎల్లప్పుడూ ప్రేరణనిస్తుందన్నారు.చాకలి ఐలమ్మ ఆత్మస్ఫూర్తి తరతరాలకు వెలుగునిచ్చే జ్యోతి కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, బండలింగాపూర్ గ్రామ విడిసి ప్రజలు, రజక సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**ముత్తారం సెప్టెంబర్ 10(జనంసాక్షి)** ముత్తారం మండలంలో రాష్ట్ర ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గురువారం రోజున పర్యటించనున్నారని.మంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ



**మైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను బుధవారం వివిధ పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల స్థాయిలో "కృతజ్ఞత - పరిపూర్ణ జీవనమునకు మార్గం" అనే అంశంపై, ఇంటర్/డిగ్రీ స్థాయి విద్యార్థులకు "వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. పట్టణములోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రామగిరి, పాలకుర్తి, కమాన్పూర్, ముత్తారం మండలాల పరిధిలోని ఇంజనీరింగ్ డిగ్రీ, ఇంటర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, అన్ని ప్రైవేటు స్కూల్లోని 8,9,10 తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు రెండువేల ఒక వంద మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు, రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు నూక రమేష్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర శ్రీసత్యసాయి సేవాసంస్థ, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి ఆదేశాలతో 8వ కాలనీ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో శ్రీసత్యసాయి సేవాదళ్ సభ్యులు పరిశీలకులుగా వ్యవహరించారని తెలిపారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు



**గంభీరావుపేట సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాన్ కప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ ఉద్యమంలో వీరనారీ చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని తెలంగాణ పౌరుషాన్ని పోరాటాన్ని త్యాగాన్ని భావి తరాల సంబంధించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో బిజెపి బి ఆర్ఎస్ కాంగ్రెస్ వివిధ పార్టీ నేతలు ప్రజా ప్రతినిధులు రజక సంఘం నాయకులు గూడెపు రవి. గూడెపు బాలభూదయ్య.దిటి నర్సింలు. రమేష్. అశోక్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 10 (జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోడం రమణ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి ముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా ఆమె పోరాడారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు భూస్వాములకు దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసి ఎంతోమంది అమరులు అయ్యారని తెలిపారు. అటువంటి వారిలో మహిళ అయినటువంటి చిట్యాల ఐలమ్మ ఎందరో స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. సిపిఎం పార్టీ కమ్యూనిస్టులతో కలిసి నిజాం కు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన గొప్ప మహనీయురాలు. ఆమె స్ఫూర్తిని ఉనికి పుచ్చుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుడిక్యాల కనకయ్య, కోడం వేణు, మరికంటి నరసయ్య, మూశం శంకర్, అక్కల శ్రీనివాస్, హరిదాసు, రామ్ నారాయణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటలలో గెలుపోటములు కాదు క్రీడా స్ఫూర్తి ముఖ్యం



### మండల విద్యాశాఖాధికారి కేతిరి దామోదర్ రెడ్డి

**మల్లాపూర్, సెప్టెంబర్10 (జనంసాక్షి)**గత మూడు రోజుల నుండి జరిగిన మల్లాపూర్ మండల స్థాయి క్రీడోత్సవాల ముగుంపు ఉత్సవాలలో భాగంగా బుధవారం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం ఎంఈఓ దామోదర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలలో గెలుపోటములు కాదు క్రీడా స్ఫూర్తి ముఖ్య అని అన్నారు. గెలుపొందిన టీములు కోకో జూనియర్ గర్ల్స్ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్చి ట్టాపూర్,సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ వి.వి.రావుపేట్,జూనియర్ బాయ్స్ ఖో.ఖో: ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ వి.వి.రావుపేట్సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ చిట్టాపూర్ సీనియర్ గర్ల్స్ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ వి.వి.రావుపేట్ సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ సాతారం సీనియర్ ఖో ఖో ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ వి.వి.రావుపేట్, సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ మల్లాపూర్,కబడ్డీ జూనియర్ గర్ల్స్ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ మొగిలిపేట్,సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ సిర్పూర్,జూనియర్ బాయ్స్ కబడ్డీ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ మొగిలిపేట్,సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ వి.వి.రావుపేట్,సీనియర్ గర్ల్స్ కబడ్డీ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ మొగిలిపేట్,సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ సాతారం,సీనియర్ బాయ్స్ కబడ్డీ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ మొగిలిపేట్ సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ రాఘవపేట్,వాలీబాల్ జూనియర్ గర్ల్స్ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ చిట్టాపూర్,సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ వి.వి.రావుపేట్,జూనియర్ బాయ్స్ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్వి.వి.రావుపేట్, సెకండ్ జడ్పీ హెచ్ ఎస్ మల్లాపూర్,సీనియర్ గర్ల్స్ వాలీబాల్ ఫస్ట్ జడ్పీ హెచ్ ఎస్ వి.వి.రావుపేట్, సెకండ్ కేజీబీవీ మల్లాపూర్ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాణి ఆకుల శ్రీనివాస్ , కొమ్మిడి లక్ష్మన్న, ఎస్జీఎఫ్ కార్యదర్శి చంద్రకళ వ్యాయమ ఉపాధ్యాయులు వినోద్ ,రాజశేఖర్ , విక్రమ్ , కవిత తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ "చిటికెన"కు వడ్డేపల్లి పురస్కారం



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** సిరిసిల్లకు చెందిన సాహిత్య కారుడు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ ను వడ్డేపల్లి కృష్ణ సాహితీ పురస్కారం వరించింది. సుప్రసిద్ధ సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ స్మారక పురస్కారానికి కిరణ్ కుమార్ ను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు సత్యనారాయణ, రవికుమార్ తెలిపారు. మొదటిసారి అందిస్తున్న పురస్కారానికి ఎంపిక కావడం పట్ల కిరణ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. పురస్కారం అందుకోనున్న కిరణ్ కుమార్ ను సిరిసిల్ల కు చెందిన వారు కావడం పట్ల పలువురు సాహిత్య ప్రముఖులు అభినందించారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి మరమ్మత్తులు చేపట్టిన కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్



**మెట్ పల్లి, సెప్టెంబర్10,(జనం సాక్షి**జగి త్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం ఇటీవల శిథిలం కాగా విషయం తెలుసు కున్న కోరుట్ల నియోజకవర్గ శాసనస భ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్పందించి ప్రజల భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచే తెలంగాణ తల్లి విగ్రహం శిథిలావస్థలో ఉండకూడదన్న ఆలోచనతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వెంటనే మరమ్మ తులు చేయించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తల్లి ప్రతిమ మన గౌరవానికి, మన ఆత్మగౌరవానికి ప్రతీకని,ఇది మన చరిత్రకు, మన ఆవిర్భావానికి గుర్తు ఎక్కడైనా ఇలాంటి విగ్రహాలు దెబ్బతిన్నా తక్షణమే మరమ్మతులు చేయించడం ప్రజా ప్రతినిధులే కాక, ప్రతి ఒక్కరి బాధ్యతని మన సంస్కృతి, మన స్ఫూర్తిని కాపాడుకోవడం మనందరి ధర్మం అని పేర్కొన్నారు.ప్రజల నుండి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను గమనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడం, ప్రజలతో అనుబంధం కొనసాగించడం తన కర్తవ్యం అని ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ స్పష్టం చేశారు.

## ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### కలెక్టర్, సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** వీరనారి చిట్యాల ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో జరిగిన ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ గొప్ప పోరా ట యోధురాలని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ధైర్యంగా నిలబడి ఎందరికో స్ఫూర్తిని అందించారని ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీసీసంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై చేపట్టే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి: సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు కోడం రమణ



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 10 (జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండలంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈనెల 11న కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోడం రమణ నిర్వహించిన పత్రిక సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఖాళీ స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. ఈనెల 11న చేపట్టనున్న జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి శ్రీరాముల రమేష్ చంద్ర, కనకయ్య, నరసయ్య, శంకర్, వేణు, శ్రీనివాస్, హరిదాస్, రామ్ నారాయణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 10 (జనం సాక్షి).** తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులను భూమి పూజ నిర్వహించారు. అంకిరెడ్డి పల్లె, బద్దెనపల్లి గ్రామాలలో నూతన అంగన్వాడి కేంద్రాలకు ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ తో కలిసి తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అంగన్వాడి సెంటర్ల నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ నిధులను తీసుకువచ్చేందుకు సహకరించిన సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు బాలు, పరశురాం, అంగన్వాడి సూపర్వైజర్ సుస్మిత, మండల ఏ ఈ మహేష్, మండల విద్యాధికారి రాజు నాయక్, లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్, మధు, ప్రశాంత్, అభి, మల్లేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఫామ్ హౌస్ నీళ్లకోసమే మల్లన్న సాగర్

## గడ్డం వివేక్ వెంకటస్వామి, భూగర్భ ఘనులు కార్మిక శాఖ మంత్రి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** కెసిఆర్ పామ్ హౌస్ నీళ్ల కోసం మే మల్లన్న సాగర్ కట్టారంటూ భూగర్భ, గనులు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల గడ్డమీద తొలిసారిగా అడుగుపెట్టిన ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. సిరిసిల్లలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వైఖరి పై మండిపడ్డారు. ఈ కార్ రేస్ కేసు విషయంలో సహనం కోల్పోయిన కేటీఆర్ లొట్ట పీసు కేస్ అంటూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రాణహిత చేవెళ్ల పథకంలోనే తాగునీటి కోసం గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 11 వేల కోట్లు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. కేవలం 24 వేలకోట్లు ఖర్చు పెడితే రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ పూర్తి అయ్యేవని అన్నారు. కేవలం 20 డిఎంసిల నీళ్లు అవసరం ఉంటే కెసిఆర్ ఫామ్ హౌస్ కోసం 50 టీఎంసీల మల్లన్న సాగర్ కట్టారని ఆరోపించారు. అవినీతిపరమైన అంశాలపై కేటీఆర్ చెల్లెలు కవిత సిబిఐ ఎంక్వయిరీ చేయాలని కోరుతున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బైరదేవ్ యాదవ్



**కథలాపూర్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)** కథలాపూర్ మండలం పొ తారం గ్రామానికి చెందిన మామిడి పల్లి నరేష్ అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు. చాలా పేద కుటుంబానికి చెందిన ఆయన మరణం గ్రామంలోనే కాకు ఒడా పరిసర ప్రాంత ప్రజలను కూడా కలచివేసింది. ఈ విషా దకర సమయంలో గ్రామస్తులు మరియు పరిసర ప్రజలు సహాయానికి ముందుకు వచ్చారు. ప్రత్యేకంగా బైరదేవ్ యాదవ్ చింతకుంట గ్రామం ఈ విషయం తెలుసుకొని, ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం మరియు రూ.10,000 నగదు సహాయం చేశారు. ఇలాంటి సందర్భాల్లో అండగా నిలబడి సహాయం చేయడం నిజంగా గొప్ప విషయం అని ఈ సహాయం ఆ కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. సమాజంలో ఇలాంటి సహృదయులు ఉండటం మనందరికీ ఒక స్ఫూర్తి పలువురు కొనియాడారు. మామిడిపెల్లి నరేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిద్దాం అని భైర దేవు యాదవ్ తెలియజేసారు. ఈ సహాయం చేసిన భైర దేవు యాదవు నీ పలువురు ప్రశంసించారు.

# ఆత్మహత్యల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి)** ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ప్రభుత్వ సాధారణ వైద్యశాల లోని మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని నర్సింగ్ కళాశాల విద్యార్థులకు యువతలో ఆత్మహత్యల నిరోధం కోసం వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మెంటల్ హెల్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్, సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్ లు హాజరై మాట్లాడారు.. చెంజింగ్ ది నరేటివ్ ఆన్ సూసైడ్ అనే థీమ్ ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రకటించి సమాజంలో ఆత్మహత్యల పై మాట్లాడాన్ని, వీటి పట్ల వ్యక్తుల్లో ఉన్న కలంక భావనను, స్టిగ్మాను పోదగొట్టి, స్వేచ్ఛగా అందరు వీటిపై మాట్లాడడం ద్వారా ఆత్మహత్యల నివారణను ప్రోత్సహించడం కోసం అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటు చేయాలని పిలుపు నివ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యువతలో మానసిక ఒత్తిడి రోజు రోజుకు పెరిగి ఆత్మహత్యల పెరుగుతున్నాయని అన్నారు. మానసిక ఒత్తిడి నుండి బయటపడే మార్గాలను గురించి నర్సింగ్ కళాశాల విద్యార్థులు స్కిట్ ను ప్రదర్శించారు ఆత్మహత్య నివారణ పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆత్మహత్యలకు ముందుగానే వ్యక్తుల్ని కాపాడే విధానాలను గురించి వర్క్ షాప్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ ల ద్వారా విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. డాక్టర్ బి .ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు వారి సంభందీకులలో వచ్చే ప్రవర్తన మార్పులు, ఉద్వేగ మార్పులను గమనించి స్వాంతన కలిగించే మాటలతో ధైర్యం చెప్పాలని అన్నారు. అవసరమైన సందర్భంలో సైకాలజిస్ట్ లను, సైకియాట్రిస్ట్ లను కలిసి కౌన్సిలింగ్, మందులు ఇప్పించి ఆత్మహత్య ఆలోచనల నుండి బయటకు తీయాలని కోరారు. సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ మాట్లాడుతూ వృత్తిలో భాగంగా ప్రతి నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్యల నివారణకోసం ప్రజల్లో చైతన్యం నింపేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ను కల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సి.అనురాధ, లెక్చరర్స్ సుజాత, స్వప్న, అరుణ, అరుణ కుమారి, గ్లోరి, సంధ్యారాణి, హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అల్వాల ఈశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ యూరియా బస్తా కన్నా నానో యూరియా మిన్న



**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** జమ్మికుంట మండలం మాచినపల్లి గ్రామంలోని తిరుపతిరెడ్డి అనే రైతు యొక్క వరి పొలంలో నానో యూరియా పిచికారి కార్యక్రమంలో హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి గుండా సునీత, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ లో వరి పంట 80% వరకు 3 వ దశ యూరియా వాడకానికి తయారుగా ఉన్నదని, రైతులు పురుగు మందులతో పాటు ఈ నానో యూరియాని కూడా కలుపుకొని వాడుకోవచ్చునన్నారు. కొన్ని రకాల పురుగు మందులతో నానో యూరియా కలిసే గుణం లేకపోవడం వలన కచ్చితంగా రైతు ఈ నానో యూరియాతోపాటు తను కొట్టదలచిన పురుగుమందును ఒక డిస్పోజల్ గ్లాసులో కలిపి 15 నుంచి 20 నిమిషాలు వేచి ఉంచి కలిపిన మిశ్రమం పగలనట్టయితే స్ప్రే కి వాడుకోవచ్చుననీ తెలిపారు. నానో యూరియా వల్ల కలిగే లాభాలు :1. నానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే ఎరువు, రైతులు స్ప్రే చేసిన వెంటనే ఆకులోని పత్ర రంధ్రాల ద్వారా మొక్క నానో యూరియాను వెంటనే స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇఫ్కో వారి నానో యూరియాలో 20% నత్రజని ఉంటుందని, ఒక బాటిల్ నానో యూరియా (45 కిలోల) ఒక యూరియా బస్తా తో సమానం అన్నారు, 2. నానో యూరియా వాడకం వలన కూలీల ఖర్చు తగ్గి వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని తెలిపారు, 3. పంట దిగుబడి 8-12% వరకు పెరుగుతుందని అంచనా వేశామన్నారు ఎరువుల వినియోగ సామర్థ్యం: సాంప్రదాయ యూరియాలో దాదాపు 30-50% నత్రజని నేలలోనికి ఆవిరైపోతుంది లేదా లీక్ అవుతుంది. అదే నానో యూరియాలో మొక్క నత్రజనిని నేరుగా ఆకుల ద్వారా తీసుకో బడుతుంది కనుక తక్కువ నానో యూరియాతోనే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# 12న వృత్తి శిక్షణ పొందిన మహిళలకు పరీక్షలు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ-2 ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 8వ కాలనీ, పోతన కాలనీలలో నిర్వహించినటువంటి టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీజీఎం (పర్సనల్) పి.అరవింద్ రావు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయ్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఉ॥ 10 గం.లకు 8 ఇంక్లైన్ కాలనీలోని సెక్టార్-3 సింగరేణి హై స్కూల్ నందు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు తప్పకుండా ఈ పరీక్షలకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. కావున సకాలంలో పరీక్షలకు హాజరు కాగలరని ఆయన తెలిపారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి

**మల్లాపూర్ సెప్టెంబర్10 (జనంసాక్షి)** మండలంలోని వివి రావు పేట రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని బుధవారం వేంపల్లి లో స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ పోరాటానికి నాంది పలికిన మహిళ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆమె చేసిన సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బీట్ల నరేష్ నాయకులు మచ్చలదశరెడ్డి నూనె వంశీ రజక సంఘ సభ్యులు కండెల నాగేష్ ఆరెల్లి నరేష్ రాగేల్లి రాజేశం గొల్లపల్లి రంజిత్ ఆరెల్లి చిన్న భూమయ్య కండెల చిన్న కాశన్న ఆరేల్లి సంజీవ్. రజక మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్

మంథని, (జనంసాక్షి) : ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం వాయిదా వేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ ఆరోపించారు. గురువారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎలక్షన్లప్పుడు కాంగ్రెస్ పార్టీ కొందరిని లో బర్చుకొని, ప్రలోభాలకు గురిచేసి గద్దెనక్కారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన జరిగిన అభివృద్ధి ఏంటంటే..? ఏం లేదని, నాయకులు మాత్రం మట్టి మాఫియా, ఇసుక మాఫియా ఇతర మాఫియాలు చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారని ఆరోపించారు. మళ్లీ రాబోయే ఎలక్షన్లో డబ్బు సంచులతో వచ్చి గెలుద్దాం అని అనుకుంటున్నారని అన్నారు. కానీ ప్రజల దృష్టిలో బిఆర్ఎస్, కేసీఆర్, పుట్ట మధు ఉన్నారని అన్నారు. మార్నింగ్ న్యూస్ పేరుచెప్పి ఓ నాయకుడు ప్రజల సమస్యలు, చెప్పకుండ, తమ నాయకుడిపై ఇష్టరీతిలో మాట్లాడుతుంటే ఇప్పటివరకు ఓపికతో ఉన్నామని, పద్ధతి మార్చుకోకుంటే మీ నాయకున్ని సైతం నీకన్నా ఎక్కువగా మాట్లాడతాం అని హెచ్చరించారు. ఇకమీద ఆరోపణలు చేస్తే సహించబోమని, రాబోవు రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాడికొండ శంకర్, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు మేకల సంపత్ యాదవ్, కొట్టె భూమయ్య, గుర్రం లక్ష్మీమల్లు, పోల్దాసరి సాయికుమార్, వినోద్ కుమార్, అనవేన దేవేందర్, అనవేన భూమయ్య, అనవేన కొండయ్య, కొల్లిపాక శంకర్, రాచకొండ రవి, ఆకుల గట్టయ్య, బోయిని బాలకృష్ణ, కుందారపు సత్యం, సాగర్ల పవన్, చొప్పరి శీను, అల్లి సురేష్, అల్లి కొమరయ్య, అగ్గి బాపు,ఇరువురాల తిరుపతి, తోట రాజ్ కుమార్, సాయి తేజ, సిద్దూ, సందీప్, ప్రవీణ్, అజయ్, శ్రీకర్, అఖిల్, అజయ్, అశోక్, అరుణ్, సాయి, అరుణ్ తేజ, సాయి తేజ, అంజి, వాసు, మధుకర్, అరవింద్, సాయి కిరణ్, ప్రన్ను, వంశీ, బన్నీ, అఖిల్, అద్దూ, వంశీ, అసుకుమార్, రామ్ చరణ్, నవీన్, అనవేన అశోక్, బర్ల శీను, బర్ల మారుతి, బర్ల విజయ్ కుమార్, ఆడెపు రాజేశం, శోభన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నాయక్ పోడు కులస్థుల ధర్నా

### తహసీల్దార్ ను సస్పెండ్ చేయాలి



నిజాంసాగర్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)మహ్మద్ నగర్ మండలంలోని నాయక్ పోడు కులస్థులు రోడ్డెక్కారు. తమకు స్థానిక తహసీల్దార్ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు ఉరిచేస్తున్నాడని భధవారం నాడు జాతీయ రహదారి 750 డి పై భారీగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపూర్వీకుల నుండి ఇక్కడ నివాసం ఉంటున్నప్పటికీ ప్రస్తుతం మహమ్మద్ నగర్ మండల తాసిల్దార్ సవాయి సింగ్ కుల ధ్రువీకరణ పత్రం లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నాడని వారు అన్నారు. కులధ్రువీకరణ పత్రం మంజూరు చేయటంతో తమ పిల్లల ఉన్నత చదువులలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురికి ఉద్యోగాలు సైతం వచ్చి ఉన్నాయని కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో వారు ఉద్యోగాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి సాగర్ నిజాంసాగర్ మండలాల్లో సుమారుగా 3000 మంది జనాభా కలిగి ఉన్నారని అన్నారు. మండల కేంద్రానికి భారీగా నాయక పోడు వర్గాలు చేరుకొని తాసిల్ కార్యాలయాని ముట్టడించారు. జిల్లా పాలనధికారి వచ్చేంతవరకు ధర్నాలు కొనసాగిస్తామని పట్టుబట్టడంతో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఘటన స్థలానికి చేరుకొని వారితో మాట్లాడారు.రూరల్ సీఐ తిరుపతయ్య. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్, ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి నీ అపకడానికి ప్రయత్నం చేసారు. సబ్ కలెక్టర్ కిరణ్ మై వచ్చి వారిని శాంతింప చేసి పంపించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఉన్నతాధికారుల సంప్రదించి ఈ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. కొంతమందికి ఉన్నతవిద్యాపరంగా, ఉద్యోగాల పరంగా ఇబ్బందులు ఉన్నవారికి త్వరగా ఎంక్వయిరీ చేసి సర్టిఫికెట్లు అందేలా చూస్తామని అన్నారు. మండలం లోని నాయక్ పోడు కుటుంబాలు ఎన్ని ఉన్నాయో త్వరలోనే సర్వే నిర్వహించి కుల ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని అన్నారు.కార్యక్రమం లో జిల్లాఅధ్యక్షులు పెంటయ్య,కోశాధికారి సాయిబాబా, ప్రధాన కార్యదర్శి కుర్తీ రవీందర్,జిల్లా కమిటీ సభ్యులు బాలురాజ్,కంది సాయిలు,రాములు, వేముల కాశీరం,ముత్యాల సంజీవ్,శేఖర్,మొట్ట నాగరాజు,మన్నే శ్రీనివాస్,శంకర్, తావుడా గారి సాయిలు శ్యామల, యశోద, రామ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## నాడు నిరాశ నేడు ఉత్సాహం



రాయికల్ సెప్టెంబర్10 (జనంసాక్షి): రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోధనపు నటరాజ్ అనే నేను తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో వేదికల మీద ధూంధాం కార్యక్రమాలలో పాటలు పాడి, ఆటలు ఆడి ఉద్యమంలో నా వంతు పాత్ర పోషించడం జరిగింది, గత ప్రభుత్వంలో కళా కారునిగా సాంస్కృతిక సారథి గా ఉద్యోగం రాకపోగా, ఈ ప్రభుత్వంలో అర్హత కలిగి ఉండి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో సొంత కల నెరవేరక పోయింది. అనీ నేను..."ఉద్యమ కళాకారునికి నిరాశే మిగిలింది" జనం సాక్షి పత్రిక పేపర్ స్టేట్ మెంట్ ఇచ్చి అలా నా బాధను తెలియపరిచాను. ఇట్టి విషయాన్నీ ఎంబారి వెంకట్ రెడ్డి మరియు రాయికల్ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ యం.ఏ. మోఖీద్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించి నాకు ఇంది రమ్మ ఇంటిని మంజూరు చేయించారు. మంజూరైన మంజూరు పత్రా న్ని బుధవారం రోజున ఎమ్మెల్యే చేతుల మీదుగా తీసుకోవడం చాలా సంతోషంగా భావిస్తున్న, నా సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన మోఖీద్,వెంకట్ రెడ్డి కి అలాగే వెంటనే స్పందించి నాకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే కి అధికా రులకు సభ్యుల తరపున, హృద యపూర్వక ఉద్యమాభివందనాలు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10, (జనం సాక్షి) జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయునిగా ఎన్నికై కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాసులు కి పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి మనోజ్, కారోబార్ రతన్, ఫీల్డ్ అసిస్టెంట్ హుజూర్ బాషా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కడి నర్సవ్వ, జీపీ సిబ్బంది సేర గంగాధర్, వీవో లు గాయత్రి, విజయ అంగనివాడి టీచర్స్ ఆశలు వనిత, శారద తదితరులు పాల్గొన్నారు.






## బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

### చాకలి ఐలమ్మ వర్ధంతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఇలమ్మ వర్ధంతి కలెక్టరేట్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎల్.బి. చందర్, ఆర్డీఓ వీణ చాకలి ఇలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాకలి ఇలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నం. దళిత బహుజన సమాజానికి ఆమె ధైర్యం, పోరాట స్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, రాజయ్య, , రాజేశ్వర్, పవన్, అశ్వక్, సునీత, విజయ,జిల్లా అధికా రులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

### పాఠశాలను ప్రారంభించిన విద్యాధికారి శ్రీనివాసరెడ్డి

బిచ్కుంద సెప్టెంబర్ (10) జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలంలో గల రాజుల్ల గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రీ ప్రైమరీ పాఠశాలను బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అనేక సువిధాలు ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలని ఆకాం క్షించారు. క్రమశిక్షణతో కూడిన విద్య అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టిటియు రాష్ట్ర సెక్రటరీ విజయ పటేల్, షేక్ ఖయ్యాం, పిఆర్టియు బిచ్కుంద మండలం ప్రధాన కార్యదర్శి ఇర్షాద్ అలీ, బిచ్కుంద మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజయ్ పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి వరద బాధిత విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ నోట్ బుక్స్ పోస్టర్ ఆవిష్కరణ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ నోట్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. కొద్ది రోజుల క్రితం కామారెడ్డి లో వరదల కారణంగా ఉక్కిరిబిక్కిరైన కామారెడ్డి జిల్లా లోని గ్రామాలు ఎంతో మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ వరద కారణంగా వల్ల వారు చదువుకునే పుస్తకాలు మరియు వాటికి సంబంధించిన స్టేషనరీ వస్తువులు వరదలలో కొట్టుకుపోయాయి వారికి చేయూతను అందించడానికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ నోట్ బుక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల వల్ల ఇబ్బంది పడ్డ విద్యార్థులకు ఈ కార్యక్రమం వల్ల చాలా మంది విద్యార్థులకు మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రైవేట్ స్కూళ్లు మరియు కళాశాలలో విద్యార్థులు ఒక పెన్ను, ఒక నోట్ బుక్ ,పెన్సిల్, అదే మరియు స్టేషనరీ వరద బాధితుల విద్యార్థులకు గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుంది ప్రవేట్ స్కూల్లో, కళాశాలల యాజమాన్య ముందుకొచ్చి పని చేస్తున్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలను ఎస్పీ ప్రశంసించి ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో ఎన్నో చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందూర్ విభాగ్ సంఘటన మంత్రి హర్షవర్ధన్ రెడ్డి,ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బి శివ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్,కామారెడ్డి నగర కార్యదర్శి సంతోష్,ఏబీవీపీ నాయకులు సంజయ్, చరణ్, రాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**జిల్లాలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు పరిశీలించి, పోలీసు అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, బుధవారం సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతం, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు మరియు వీఐపీ రాకపోకల మార్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ, విఐపి రాకపోకలు, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో సైన్ బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని, ప్రతి విభాగంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహాలను నిర్మించుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి పాల్వంచ మండలం లోని ఇసాయిపేట్, పాల్వంచ గ్రామాలలో మరియు మాచారెడ్డి మండలంలోని లక్ష్మీరావులపల్లి, గ్రామంలోని వివిధ నిర్మాణదశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పర్యటించి లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించినారు వారి యొక్క సందే హములను నివృత్తి పరిచారు .ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరాలు తెలియజేసారు. ఈ గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగింది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసారు. ఈ పర్యటనలో భాగంగా పాల్వంచ మండలములో నిర్మించిన నమూనా గృహమును సందర్శించి లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తక్కువ ఖర్చుతో దృఢంగా ఇంటి నిర్మాణం చేసుకొనుటకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వై సుభాష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎం శ్రీనివాస్ ఏ ఈ, ఎంపీడీవో లు పాల్వంచ మరియు మాచారెడ్డి, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిఎల్టియు రెండవ రాష్ట్ర మహాసభ గోడ ప్రతుల ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**2025, అక్టోబర్,11,12,న నిజామాబాదు జిల్లా కేంద్రం లోతెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూరెండవ రాష్ట్ర మహా సభలను జయప్రదం కోసం,కామారెడ్డి బిఎల్ టీయూ, కార్యాలయం లో బుధవారం గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నగారపు యెల్లయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం,ఆంజనేయులు, మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ కు పుట్టిన ఇల్లు అయిన నిజామాబాదు జిల్లా కేంద్రం లో 2025,అక్టోబర్,11,12,తేదీల్లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర రెండవ మహా సభలు, నిర్వహించడం జరుగుతుందన్నారు,మొదటి రోజు, అక్టోబర్,11,న మధ్యాహ్నం, 1, గంటలకు, తిలక్ గార్డెన్ నుండి, భారీ ర్యాలి, పాత కలెక్టర్ కార్యాలయం వరకు, మధ్యాహ్నం,2,గంటలకు, పాత కలెక్టర్ కార్యాలయం గ్రౌండ్ లో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు,రెండవ రోజు అక్టోబర్,12,న నిజామాబాదు తిలక్ గార్డెన్ న్యూ అంబేద్కర్ భవనంలో ప్రతినిధుల మహా సభ,ఉదయం, 10,గంటలకు, ప్రారం అవుతుంది, మొదటి రోజు బహిరంగ సభకు ముఖ్య అతిథిగా,,సీతక్క,గ్రామీణాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఇన్ చార్జి మంత్రి, అతిధులు, నల్ల సూర్య ప్రకాష్, బిఎల్ ఎఫ్,చైర్మన్,,దండి వెంకట్,బిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ,జయరాజ్, పకృతి కవి,రచయిత,,ఏపూరి సోమన్న,బహుజన యుద్ధ నౌక,,జుపక ,సుభద్ర కవి,రచయిత,వక్తలు:దండి వెంకట్, బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యం, ఆంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నగారపు యెల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు,యస్, డి,సైయ్యద్, రాష్ట్ర కోశాదికారి ,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, మరియు సబ్బని లత,బహుజన లెఫ్ట్ మహిళా సంఘం,రాష్ట్ర అధ్యక్షురాలు,మంత్రి సుదర్శన్, రాష్ట్ర అధ్యక్షులు, తిరుపతి గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుడ్ల రాజు,సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, బాస్కర్,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, మరియు బి,జగదీష్, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు, చట్ల పొశవ్వ,నిర్మల్ జిల్లా అధ్యక్షులు, కే,శ్రీహరి,జిల్లా అధ్యక్షులు, బి,నర్సిములు, జిల్లా కార్యదర్శి, సిద్దిపేట జిల్లా, గంగా మణి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, కుమ్మరి రవి,కామారెడ్డి జిల్లా కార్యదర్శి, యం, ప్రభాకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు, రోహిణి, మెదక్ జిల్లా అధ్యక్షురాలు, యం, రాజేంద్రర్,బిఎల్ టీయూ నిజామాబాదు జిల్లా అధ్యక్షులు, సి,హెచ్,రాజు సిరిసిల్ల జిల్లా కార్యదర్శి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, వడ్ల సాయి కృష్ణ, బిడియస్ఎఫ్,రాష్ట్ర అధ్యక్షులు, తదితరులు హాజరు అయ్యి ,మాట్లాడే ఈ సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గం విజ్ఞప్తి చేశారు గత రెండు సంవత్సరాల కాలంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, తెలంగాణ రాష్ట్రములోని బీడీ కార్మికులు ఎదురు కుంటున్న అనేక సమస్య పై ,రాజీలేని పోరాటం చేయడం జరిగింది, చేసిన పోరాటాలను ఉద్యమాలను సామిక్షించుకోని,బౌవిషత్ ఉద్యమ కర్తవ్యాలు,కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భాలలో బీడీ కార్మికుల అందరికీ 4016,రూ జీవన భృతి ఇస్తామని, బీడీ కార్మికుల ఓట్ల తో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికి రెండు సంవత్సరాలు అవుతున్న బీడీ కార్మికులకు,4016, రూ,లు,ఇవ్వలేదు, 2014,ఫిబ్రవరి,28,కటాఫ్ తేదిని తొలగించలేదు కేంద్రం ప్రభుత్వం ఈపీఎఫ్,పెన్షన్ పెంచిన 3000/-ఇవ్వడం లేదు, బీడీ పరిశ్రమ పై,లేని పోని ఆంక్షలు పెట్టి,బీడీ పరిశ్రమ పై, జిఎస్టి, 28% నుండి,నేడు,40%కు పెంచడం జరుగుతుంది, దిని ద్వారా బీడీ కార్మికులు మరింత ఉపాది దెబ్బ తినడం కోసం బౌళ జాతీయ కంపనీ, లతో కేంద్ర ప్రభుత్వం, కుమ్ముక్కై,బీడీ కార్మికుల కు ఉపాది లేకుండా చేస్తుంది, ఇట్టి విషయాల పై,మరింత పోరాటం చేయడం కోసం ఈ అక్టోబర్,11,12,తేదీల్లో నిజామాబాదు జిల్లా కేంద్రం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర రెండవ మహా సభలుకు వేల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమం లో, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,రాష్ట్ర కోశాదికారి, యస్, డి,సయ్యద్, జిల్లా నాయకురాలు,గంగమణి ,కిష్టమ్మ,గంగాదర్ తదితరులు పాల్గొన్నారు,

## బీజేపీ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :**భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం బాన్సువాడ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ దేశంలో ఉన్న మహిళలందరూ చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిసాన్ మర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిదుర సాయిలు, డాకయ్య, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుట్ల అనిల్, రామకృష్ణ, బిజెపి నాయకులు కొండని గంగారాం, శంకర్, సాయి రెడ్డి, భూమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## చాకలి ఐలమ్మ స్పూర్తి అందరికీ ఆదర్శనీయం

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తి అందరికీ ఆదర్శనీయమని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వినాయక్ నగర్ లో గల ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఒడిలో మోడుబారిన వృక్షం



**నిజాంసాగర్ సెప్టెంబర్ 10( జనం సాక్షి)**ఎంతో మంది మను షులకి, మూగజీవలకు నీడను పంచిన వృక్షం ప్రస్తుతం మోడు బారిపోయి పచ్చని ప్రకృతి ఒడిలో ఎండిపోయి నీరసంగా కనివి స్తుంది. మహ్మద్ నగర్ మండలం లోని నర్వ గ్రామ శివారులో రోడ్డు ప్రక్కన ఓ రైతు పంట పొలంలో ఈ ఎండిపోయిన చెట్టు దారిన వెళ్లే ప్రకృతి ప్రేమికులకు ఇలా మోడుబారి కనిపిస్తుంది. అటుగా వెళ్లిన జనం సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది.

## సూచిక బోర్డు ఇలా :దారి తెలిసేది ఎలా

**నిజాంసాగర్ సెప్టెంబర్ 10(జనంసాక్షి)**
నిజాంసాగర్ మండలం లోని పిట్లం నుండి నిజాంసాగర్ రహదారి మూల మలుపుల వద్ద సూచిక బోర్ధుల చుట్టూ చెట్టు కొమ్మలు పెరిగి సూచిక బోర్డు లు ప్రయాణికులకు కనిపించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. కొన్ని మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు లేవు. రాత్రి వేళలో ప్రయానించే వారికీ మలుపుల వద్ద ప్రమాదాల బారిన పడే అవకాశం వుంది. అధికారులు స్పందించి. సూచిక బోర్ధుల వద్ద చెట్ల కొమ్మలు తీసివేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# విపత్తు సమయాల్లో సమర్ధవంతంగా సేవలందించాలి



## ఆపద మిత్ర మాస్టర్ ట్రైనర్లకు అదనపు కలెక్టర్ హితవు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :**అనూహ్య రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న ఐదుగురు ఆపద మిత్ర వాలంటీర్లు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ను కలిశారు. రాష్ట్రంలో 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లు మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకోగా, వారిలో నిజామాబాద్ జిల్లా నుండి ఐదుగురిని, ఖమ్మం జిల్లా నుండి ఐదుగురు, నల్లగొండ జిల్లా నుండి పది మందిని మాస్టర్ ట్రైనింగ్ కోసం ఎంపిక చేసి బెంగళూరులోని ఆర్.ఏ.ముండ్ కూరు ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అకాడమీలో 21 రోజుల పాటు మరింత మెరుగైన శిక్షణ అందించారు. నిజామాబాద్ జిల్లా నుండి ఎన్.సురేఖ, జె.జమున, బి.రాజు, టి.వెంకటేష్, జి.సునీల్ లు శిక్షణను పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వారిని అభినందిస్తూ మాస్టర్ ట్రైనర్ సర్టిఫికెట్లను అందజేశారు. మూడు వారాల పాటు బెంగళూరులో అందించిన శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున, విపత్తు సమయాలలో తక్షణమే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. మాస్టర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వాలంటీర్లు మిగతా వాలంటీర్లకు విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి అనే అంశాలపై మెళుకువలు తెలుపాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల వలె సమర్ధవం తంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, మాస్టర్ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాల గురించి వివరాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా సంకష్ట హర చతుర్ధి



**మంథని, (జనంసాక్షి) :** భాద్ర పద మాసం శుక్లపక్షము బుధవారం రోజున సంకష్ట హర చతుర్థి పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి ఆలయంలో స్వామివారిని దర్శించుకోవ డానికి భక్తులు తరలివచ్చారు. సంకటము' అంటే ఇబ్బంది, బాధ, కష్టము, ఆపద మొదలైన అర్థాలను చెప్పుకోవచ్చు. వీటన్నింటినీ తొలగించేదే "సంకటహర వ్రతం". గణపతిని ఆలంబనగా చేసుకుని ఆచరించే ఈ వ్రతానికి 'సంకష్టహర చతుర్థి' అని కూడా పేరు. దీన్నే సంకష్ట హర చవితి (సంకటహర చవితి) అని కూడా అంటారు. గణపతి విఘ్నాలను కలిగించే దేవుడని, ప్రతీ పనిలోనూ ముందుగా ఆయనను పూజిస్తే మాత్రం విఘ్నాలను కలిగించడనే భావన ఉంది. కానీ ఆ భావన సరికాదు. వాస్తవానికి చెడు పనులకు విఘ్నాలను కలిగించి, మంచి పనులు నిరాటంకంగా సాగింపజేసే దైవమే గణపతి. కాగా ఈ సంకటహర వ్రతాన్ని ఆచరించడం వలన ఇబ్బందులు తొలగి అనుకున్న పనులు నెరవేరుతాయని శాస్త్రాల్లో పేర్కొనబడింది. సంకటహర వ్రతాన్ని ప్రతీ నెలలో కూడా ఆచరించవచ్చు. నెలలో బహుళములో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి రోజున ఈ వ్రతాన్ని ఆచరించాలి. అంటే పౌర్ణమి తరువాత 3-4 రోజులలో ఈ సంకటహర చవితి వస్తుంది. ఇక ప్రదోషకాలములో అంటే సూర్యాస్తమయ సమయములో ఏ రోజున చవితి ఉంటుందో ఆ రోజుననే సంకటహర చవితిని ఆచరించాలి. సాధారణంగా రెండు రోజులలో సూర్యాస్తమయ సమయానికి చవితి ఉండటం జరుగదు. ఒకవేళ ఎప్పుడైనా అలా జరిగినప్పుడు రెండవ రోజునే సంకటహర చవితిని జరుపుకోవాలి. అవకాశాన్ని బట్టి 3,5,9,11,21 నెలల పాటు ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు.సంకటహర వ్రతాన్ని నెలలో బహుళ చవితిరోజున ప్రారంభించాలి.స్వామిని తలచుకుంటూ మూడు దోసిళ్ళ బియ్యాన్ని వస్త్రంపై వేయాలి. అదేవిధంగా రెండు ఖర్జూరాలు, రెండు వక్కలు, దక్షిణ ఉంచిన తాంబూలాన్ని బియ్యంలో ఉంచాలి. తిరిగి మరొక్కసారి మనసులో కోరికను నెరవేర్చుమని స్వామిని వేడుకుంటూ, దాన్ని మూటగా కట్టాలి. అనంతరం యధావిధిగా గణపతిని పూజించాలి. పూజలో గణపతికి ఇష్టమైన దూర్వాలు ( గరికను ) సమర్పించాలి. గణపతి ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించి 21 ప్రదక్షిణలు చేయాలి. సూర్యాస్తమయం తరువాత తిరిగి స్నానం చేసి గణపతి ముందు దీపారాధనను చేసి, లఘువుగా స్వామిని పూజించాలి. చంద్రోదయ సమయం సమయం తర్వాత భోజనం చేయాలి. వ్రతం చేసిన రోజున సూర్యాస్తమయం అయ్యేంతవరకు (సాయంకాల పూజ పూర్తయ్యేంత వరకు) ఉప్పు కలిపిన పదార్థాల్ని, ఉడికిన పదార్థాలను తినకూడదు. పాలు తీసుకోవచ్చు. ఈ విధంగా అనుకున్నన్ని నెలలు (3,5,11 లేదా 21 చవితులు) వ్రతాన్ని ఆచరించాలి. నియమం పూర్తయిన తరువాత ముడుపు కట్టిన బియ్యాన్ని తీపిగా పొంగలి చేసి గణపతికి నివేదించి, వ్రతాన్ని పూర్తి చేయాలి. ఈ వ్రతం వలస అనుకున్న పనులు తప్పకుండా నెరవేరుతాయని శాస్త్రాల్లో వివరించబడింది.

# విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించిన మాధవి వెంకటేశ్వరరావు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం గూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 77000 రుపాయలతో విలువ గల ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైర్ మెటీరియల్, మరియు అలారమ్ బెల్ విరాళంగా అందించటం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించటం కోసం ఆర్వో ప్లాంటు అందించిన దాత చిట్నేని మాధవీ వెంకటేశ్వర్ రావ్ గారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరు కూడా సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి, ఉపాధ్యాయులు ఎల్లయ్య,వెంకటేశ్వర్లు, వేణు, శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు చిట్నేని సరిత శ్రీనివాసరావు,షాడ శ్రీనివాస్, చిట్నేని అంజన్ రావు, విద్యాసాగర్ రావు కోల అక్షయ్, ఎల్ల గౌడ్, సడిమెల బాలయ్య, సబ్బని కమలాకర్, బొంపల్లి సురేందర్ రావు, తల్లిదండ్రులు మొదలగు వారు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూరలో

## మండల స్థాయి సైన్స్ సెమినార్



**బోధన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ సెమినార్ నిర్వహించారు. క్వాంటం యుగం యొక్క ప్రారంభం సంభావ్యత మరియు సవాళ్లు అనే అంశం మీద వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని వివరించడం జరిగింది. క్వాంటం యుగం అంటే మనిషి శాస్త్రం సాంకేతిక వైద్య సమాచార రంగం వంటి విషయాలలో క్వాంటం ఆధారంగా జరిగే కొత్త మార్పులు ఆవిష్కరణలు మరియు విప్లమాత్మక అభివృద్ధి జరిగేటువంటి కాలమని విద్యార్థులు వివరించారు. క్వాంటం యుగమనేది శాస్త్రం ఆధారంగా వచ్చే కొత్త తరంగం ఇది మానవ జీవితంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని, క్వాంటం కంప్యూటర్ కమ్యూనికేషన్, క్వాంటం సెన్సార్లు, క్వాంటం మెడిసిన్ వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. భవిష్యత్తులో క్వాంటం యుగం మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చే శక్తి కలిగి ఉందని,. భవిష్యత్తు మొత్తం క్వాంటం యుగమే అని విద్యార్థులు వివరించడం జరిగింది. కార్యక్రమంలో హున్స, సాలూర ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు. సెమినార్ను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రాజ్ కుమార్ నిర్వహించారు. ఈ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూరకు చెందిన కే లక్ష్మీ ప్రసన్న జిల్లా స్థాయి సెమినార్కు ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారిని రాజీ మంజుష, జీవశాస్త్ర భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు విజయలక్ష్మి, జ్యోత్స్న, కాంబ్లే . ఇతర పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోధన్ సహకార సంఘం కార్యదర్శిని బదిలీ చేయొద్దని

## మహాజన సభలో ఏకగ్రీవ తీర్మానం



**బోధన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :** బోధన్ సహకార సంఘం కార్యదర్శి ఉమాకాంత్ బదిలీ ఉత్తర్వులు నిలిపివేసి యధాస్థానంలో కొనసాగించాలని బుధవారం జరిగిన బోధన్ సహకార సంఘం మహాజన సభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. నేడు జరిగిన మహాజన సభ సహకార సంఘం చైర్మన్ ఉద్మీర్ లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు, రైతులు మాట్లాడుతూ, బోధన్ సహకార సంఘం కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఉమాకాంత్ మండలంలోని మినార్ పల్లి సహకార సంఘం కార్యదర్శిగా నియమించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఇప్పటికే పాలకవర్గ మండలి ఆయన బదిలీ ఉత్తర్వులను రద్దు చేయాలని తీర్మానించడం జరిగిందని అలాగే నేడు జరిగిన మహాజన సభలో సైతం సభ్యులు ఆయన బదిలీని నిలిపివేయాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క రైతుకు అందుబాటులో ఉండడంతో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యదర్శి ఉమాకాంత్ ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అలాగే గత సీజన్లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల వల్ల సహకార సంఘంకు రికార్డు స్థాయిలో లాభం చేకూరడంతో పాటు కేవలం నెల రోజుల్లోనే ధాన్యం కొనుగోలు పూర్తయ్యాయని వారు స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు పునరాలోచించి బోధన్ సహకార సంఘం కార్యదర్శి ఉమాకాంత్ బదిలీని నిలిపివేసి ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ , విద్యాసాగర్, సహకార సంఘం కార్యదర్శి ఉమాకాంత్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**ఎడపల్లి, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బుధ వారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41 వర్ధంతి వేడుక లను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మల్లె పూల శ్రీనివాస్, సంఘం సభ్యులు మల్లెపూల భాస్కర్, నాగయ్య, సాయిలు, నరేందర్, హన్మాండ్లు, గంగాశేఖర్, లింగవ్వ, సాయమ్మ రజక సంఘ ప్రతినిధులు సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఐటీ టవర్ టాస్క్ లో కోచింగ్




**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :**జిల్లా కేంద్రంలోని టాస్క్ ఆఫీసులో ప్రముఖ టెక్నికల్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నారు జావా, పైథోన్, వెబ్ డెవలప్మెంట్, డేటా బేస్, సూడో కోడ్, సీ, సీంం, హెచ్ టీ ఎంఎల్, సీఎస్ఎస్, జావా స్క్రిప్ట్ తో ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ ఇస్తారు ఆసక్తిగల అభ్యర్థులు నిజామాబాద్ ఐటి టవర్ గ్రౌండ్ ఫ్లోర్ లోని టాస్క్ ఆఫీసులో సెప్టెంబర్ 15, 16 తేదీలలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని అన్నారు. ఏదైనా డిగ్రీ లేదా బి.టెక్ అర్హత కలిగి ఉండాలని, 599 రూపాయలను ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అదనపు ఛార్జీలు లేవని అన్నారు. ఇది 6 నెలల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు. పూర్తి వివరాలకు రఘు తేజ, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, నిజామాబాద్ ఐటీ టవర్ వారిని సంప్రదించాలని తెలిపారు.

# ఇండ్లు కూలిన బాధితులకు

## నిత్యావసర సరుకుల పంపిణి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లాలో ఆగస్టు మాసం నందు కురిసిన భారీ వర్షాల వల్ల పాక్షికంగా మరియు పూర్తిగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు రామకృష్ణ మిషన్ బేలూరు మట్, వెస్ట్ బెంగాల్ మరియు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేసినట్లు బీర్కూర్ మండల తహసీల్దార్ సాయి భుజంగరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీర్కూరు గ్రామంలో సుమారు 10 మంది బాధితులకు సుమారు 3 వేల 125 రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడీవో మహబూబ్, సూపరిండెంట్ భాను ప్రకాష్, గిర్దావార్ విజయ్ కుమార్, ఎంపీఎస్ఓ వెంకట రమణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్యారబోయిన గంగారాం, బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్, ఉపాధ్యక్షులు గొండ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రఘు, ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, డైరెక్టర్ గొండ్ల రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజ్ పటేల్, మియాపూర్ శశికాంత్, కోరిమె రఘు, దొంతురం కాశీరాం, యాట వీరేశం, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వెల్కం పార్టీ

**సదాశివ నగర్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి )**సదాశివ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాగత పార్టీ నిర్వహించడచ జరిగింది. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమలు కేరింతలతో విద్యార్థిని విద్యార్థులు సభా వేదికను ఉర్రుతలూగించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం సార్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే ఏదైనా సాధించవచ్చు భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని తెలపడం జరిగింది. మరియు ఇక్కడ ప్రిన్సిపల్ గా పనిచేసిన ప్రస్తుత రామారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ సారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కాలేజీకి వస్తే తప్పకుండా పాస్ అవుతారు క్రమశిక్షణ అలబడుతుందని తెలియజేయడం జరిగింది అదేవిధంగా సదాశివ్ నగర్ మండల ఎంఈఓ యోసఫ్ సార్ విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే అసాధ్యమంటూ ఏమి లేదు ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ సార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బావి భారత పౌరులే దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులు కాబట్టి ఏదైనా సాధ్యం కావాలంటే విద్యార్థి దశ నుంచే మొదలవుతుంది కాబట్టి విద్యార్థినీ విద్యార్థులు సక్రమంగా కళాశాలకు వస్తే మంచి క్రమశిక్షణ తో పాటు చదువుకుంటే ఉన్నత స్థానంలో ఉంటారని అదేవిధంగా ఈ యొక్క ఉత్సాహాన్ని మీరు నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గువ్వ భూదేవి కమిటీ మెంబర్ అధ్యా పకేతన బృందం పాల్గొనడం జరిగింది.




# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం రగిల్చిన అగ్నికనం: చాకలి ఐలమ్మ

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్



మంథని, (జనంసాక్షి) : తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ" వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమాన్ పూర్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. ఎస్.అన్వర్ చాకలి ఐలమ్మ ఫోటో కి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ శక్తికి నిలువెత్తు నిదర్శనమని,తెలంగాణ సాయుధ పోరాట విల్లంబై, అలుపెరుగని ఆయుధమై, కదిలిన ధీరవనిత ఐలమ్మ ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ మల్యాల రామచందర్ గౌడ్, నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్,సయ్యద్ ఇక్బాల్, మల్యాల తిరుపతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు (రెబల్) రాజకుమార్, అబ్దుల్ రఫీక్, దాసరి గట్టయ్య, తీగల రాజయ్య, బొంపల్లి రాజయ్య, గడప కృష్ణమూర్తి, ముస్తాక్ హైమద్,మల్యాల మహేష్, అనవేణి లక్ష్మీరాజా నగునూరి నర్సయ్య, అర్ష ఎల్లయ్య, చాట్ల రాజమల్లు, వెంగళి రాజయ్య, గుంజపడుగు రవి, మహమ్మద్ రఫీక్ సోహెల్,పోతుల కుమార్, చిగురు రవి, గడ్డం రాజమహేందర్, కడిపెల్లి సుమన్, గెల్లు లింగయ్య, ఇరుగురాల రాజు, చాట్ల గట్టయ్య, కమ్మగోని అనిల్, కొంత%శీ% శ్రీనివాస్,జంగపెల్లి శ్రీనివాస్, జంగపెల్లి ఎల్లయ్య, చిన్నోజు చంద్రశేఖర్, మల్యాల చిన్న తిరుపతి,జంగపెల్లి వెంకన్న, దాసరి రామచందర్, గీసాగోని శ్రీనివాస్, అలీ సత్తయ్య, కోలా నరేందర్, జంగాపల్లి రవి, మట్ట రాజయ్య, కాస రవి, జంగాపల్లి లక్ష్మణ్, ఇస్గంటి గోపాలరావు, ఇనగంటి ప్రభాకర్ రావు, గుడిసెల స్వామి, కోలేటి రమేష్, చిప్పకుర్తి సత్యనారాయణ, సామ్రాట్, గఫర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూరలో రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్



**బోధన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి )** : సాలూర మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి లో మండల స్థాయి కాంపిటీషన్ నిర్వహించారు. సాలూర మండల ంలో గల ప్రాథమిక పాఠశాలలు మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ క్విజ్ పోటీలలో పాల్గొనగా విద్యార్థులకు గణితము మరియు సైన్స్ లో క్విజ్ నిర్వహించడం జరిగింది. క్విజ్ మాస్టర్లుగా శ్రీహరి రెడ్డి, కృష్ణ రెడ్డిలు వ్యవహరించారు. ఈ క్విజ్ లో మండల టాపర్స్ గా ఉన్నత పాఠశాల హున్స విద్యార్థిని కే సనిక్ష, హున్స ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని డి సహస్ర నిలిచారు. క్విజ్ లో గెలుపొందిన వారికి మండల విద్యాశాఖ అధికారి రాజీ మేమెంటో అందించి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**బోధన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి ) :** బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో వెంకటేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# సొంత గూటికి చేరుకోబోతున్న ఎంపిటిసి ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం గుండారం ఎంపిటిసి సభ్యులు రాష్ట్ర ఎంపిటిసి ల ఫోరమ్ అధ్యక్షులు హాజీ నాయక్ త్వరలో సొంత గూటికి చేరబోతున్నారు. వారితో పాటు ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని పలువురు నాయకులు చేరుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేర్చక పోవడంతో సొంత పార్టీ అయిన బి ఆర్ ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు.

# మానసిక పరిస్థితులు బాగోలేక చెరువులో పడి ఆత్మహత్య



**గంభీరావుపేట సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** గంభీరావుపేట మండ ల కేంద్రంలోని మానసిక పరిస్థితులు బాగోలేక చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం, మారబోయిన మల్లవ్వ భర్త దేవయ్య, వయస్సు 68, గత కొద్ది కాలంగా మానసిక పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కరీంనగర్ ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటుంది, ఈనెల మంగళవారం రోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళింది అని, తిరిగి ఇంటికి రాలేదు చుట్టుపక్కల వెతకగా రాత్రి ఇంటి పక్కన ఉన్నటువంటి నమాజ్ చెరువు( ఆలుమగలు చెరువు) నీటిలో చనిపోయి తేలుతూ కనిపించిందని, ఫిర్యాదు కొడుకు తెలపగా బయటకు తెచ్చినారు, మా యొక్క తల్లి మానసిక పరిస్థితులు సరిగా లేక చెరువులో పడి ఊపిరాడక చనిపోయిందని, మరణం పై ఎటువంటి అనుమానం లేదని ఫిర్యాదు చేసిన కొడుకు మారబోయిన సాయిలు తండ్రి దేవయ్య తెలిపారని ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

## తెలంగాణ భాషా సాహిత్య ముఖద్వారం కాళోజీ

**రాయికల్ సెప్టెంబర్10(జనం సాక్షి):**తెలంగాణ భాషా సాహిత్య ముఖద్వారం కాళోజీ నారాయణరావు ని రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు. మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా...తెలంగాణ భాషా దినోత్సవాన్ని పాఠశాల సముదాయం పరిధి లో నిర్వహించారు.బడిపలుకులభాష కాదు పలుకు బడుల భాష కావాలని కాళోజీ తెలంగాణ యాసకు ప్రాముఖ్యత ఇచ్చారని చెప్పారు,ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయం అర్ పి లు ఎం.సతీష్, సి.హెచ్ రాజేందర్ ఎలిగేటి నరేశ్, యల్, యఫ్ యల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, కిరణ్ కుమార్, శ్రీనివాస్,దేవలక్ష్మి,స్నేహలత, పద్మ వేల్పుల గంగారాజం,వి జ్యోతి వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .ఉపన్యాసాలుఇచ్చినవిద్యార్థులకు బహుమతులు అందజేశారు



# మట్టి మనుషులతో బందూకులు పట్టించిన విరనారి ఐలమ్మ



## సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

**సెప్టెంబర్ 10(జనం సాక్షి):**మట్టి మనుషులతో బందూకులు పట్టించిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు పేర్కొన్నారు. ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా స్థానిక వినాయక నగర్ లోని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. తన పంట పొలాలను కాపాడుకోవటం కోసం విస్నూర్ దొర గూండాలకు ఎదురొడ్డి కొంగునడుముకు చుట్టి కొడవలి చేతబట్టి సివంగిలా తిరగబడిందని, వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగల్చిన అగ్నికణం ఐలమ్మ అని అయన కొనియాడారు. మట్టి మనుషులను ఒక్కటి చేసి మహా యోధులుగా తీర్చిదిద్ది బాంచన్ దొరా అని అన్న బక్క జిక్కిన పేదలతో బందుకూలు పట్టించి, విప్లవ భావాలు మండించిన నిప్పులకొలిమి ఐలమ్మ అని పేర్కొన్నారు. తన ఇంటిని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంగా మార్చి వీరాధివీరులకు కామ్రేడ్ ఐలమ్మ అని ఆమె ఆశయ సాధన కోసం, మనువాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నగర కమిటీ సభ్యులు కటారి రాములు, అనిత, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ల అందజేత
- ట్రాన్స్ఫార్మర్ రిపేర్ సెంటర్ కు, విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు శంకుస్థాపన



**మంథని, సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన సొంత ఇలాకా అయిన మంథని నియోజక వర్గంలో గురువారం పర్యటించనున్నారు. గురువారం ఉదయం 9-30 నిమిషాలకు మంథనిలో శ్రీపాద కాలనీ వద్ద 80 లక్షలతో నిర్మించబోతున్న నూతన ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్ సెంటర్ శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10-00 గంటలకు మంథని మున్సిపాలిలోని ఎంపీపీ ఎస్ గర్ల్స్ పాఠశాలలో - టీచ్ ఫర్ చేంజ్ - (మంచు లక్ష్మీ ఫౌండేషన్) ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభోత్సవం చేయనున్నారు. ఉదయం 12-00 గంటలకు మంథని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఫర్ క్యూట్ రమ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్, బ్యాగ్స్ మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. ఉదయం 12-30 నిమిషాలకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్ పూర్, 205 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయనున్నారు. మధ్యాహ్నం 2-00 గంటలకు ముత్తారం మండలంలో దర్యాపూర్ వద్ద రెండు కోట్ల 80 లక్షలతో నిర్మించబోతున్న దర్యాపూర్ సబ్ స్టేషన్, రెండు కోట్ల 20 లక్షలు నిర్మించబోతున్న పోతారం సబ్ స్టేషన్ ను శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 2-30 నిమిషాలకు ముత్తారం తాసిల్దార్ కార్యాలయం వద్ద 18 కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముత్తారం ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభోత్సవం, 20 లక్షలతో జిల్లాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం,12 లక్షలతో లక్కారం అంగన్వాడి భవనం శంకుస్థాపన, డిఎంఎఫ్టి నిధుల నుండి ముత్తారం మండలంలోని పలు పాఠశాల, అంగన్వాడి రిపేర్లు రెండు కోట్ల 81 లక్షలు పనులను,మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 3-00 గంటలకు ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ కంప్యూటర్ ల్యాబ్ మంత్రి చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నారు. అలాగే పాఠశాలలోని ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎల్ఎంఎస్ బుక్స్ పంపిణీ, అడవి శ్రీరాంపూర్ గ్రామం లో టీ ఫైబర్ సిఎస్ఆర్ ద్వారా గ్రామనికి సీసీటీవీ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇందిరమ్మ ఇంటి పత్రాల పంపిణీ మంత్రి చేతుల మీదుగా చేయనున్నారు.

# అనగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ



**గోదావరిఖని,సెప్టెంబర్ 10 జనంసాక్షి:**స్థానిక కోర్ట్ చౌరస్తా చాకలి ఐలమ్మ సర్కిల్ వద్ద గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని ఐలమ్మ స్ఫూర్తితో అణగారిన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని అదేవిధంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తి చరిత్ర భావితరాలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ముందుకు నడవాలని చాకలి ఐలమ్మ రజక జాతిలో పుట్టినందుకు గర్విస్తున్నామని అదేవిధంగా విసునూరు దొరలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బీజం వేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అనిర్వచనీయమని ఇంతటి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలిసే విధంగా మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా రజక జాతి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అదేవిధంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పి మరింత ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారుపెద్దపల్లి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొండపర్తి సంజీవ్ మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు సాగుతూ రాబోయే రోజుల్లో రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తూ సమాజంలో మన గౌరవం దక్కే విధంగా ఆత్మగౌరవంగా బ్రతక డానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో రజక బిడ్డలకు ఏ కష్టం వచ్చినా ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి బీజేపీ నాయకులు కొండపర్తి సంజీవ్ మాజీ కార్పొరేటర్ ముస్తఫా గోదావరిఖని పట్టణ రజక సంఘం నాయకులు జనగాం సాయిలు బండి లక్ష్మణ్ బస్తీ పెద్ద మనుషులు గూడెపు రామచందర్ జాలిగం ఐలయ్య లింగమూర్తి పోచయ్య వడ్లూరి దేవయ్య రావుల రమేష్ మామిడి కుమార్ పైడి రాజయ్య ముఖ్యర శ్రీనివాస్ నేరెళ్లమహేందర్ శంకర్ రాజయ్య బస్తి పెద్ద మనుషులతో పాటు జిల్లా రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

## ఆదుకోవాలంటూ వేడుకోలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 10(జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ముత్తయ్యగారి రవి కొడుకు సాయివర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ అయి ఇద్దరికి బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ కావడంతో ప్రస్తుతం గాంధీ హాస్పిటల్‌లో విషమ పరిస్థితిలో ఉన్నారు వీరిది నిరుపేద కుటుంబం ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నివాసం ఉంటున్నారు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితి వీరి కుటుంబానిది వీరికి వచ్చిన కష్టం ఎవరికి రాకూడదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వారి కుటుంబ దీనస్థితి చూసి దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుకుంటున్నారు వారి అన్నయ్య కూతురు భార్గవి తన బాబాయిని తమ్ముడిని కాపాడడానికి దాతలు సాయం చేయాలని వేడుకుంటూ ఈ నెంబర్ 9030115756 కు గూగుల్ పే ఫోన్ పే ద్వారా సహాయం అందించాలి అంటూ వేడుకుంటు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

# పాలకుర్తిలో బాలల హక్కులు ఆరోగ్యం పై సదస్సు



**గోదావరిఖని, జనంసాక్షి :**పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర బాల పథకం (మిషన్ వాత్సల్య), సఖి, హబ్, నాసాముక్త్ భారత్ సంయుక్తంగా బాలల హక్కులు, ఆరోగ్యంపై అవగహన కార్యక్రమం బుధవారం రోజున నిర్వహించడం జరిగిందని తెలిపారు. బాలల పరిరక్షణ అధికారి కనకరాజు మాట్లాడుతూ, బాలలకు విద్య, ఆరోగ్యం, రక్షణ,సమాన అవకాశాల హక్కులు ఉన్నాయని, వీటిని కాపాడటం ద్వారా వారి సంపూర్ణ వికాసం సాధ్యమని తెలిపారు. బాలికల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, సమతుల ఆహారం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి, విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని వివరించారు. బాలల హక్కులు, ఆరోగ్య సంరక్షణ ద్వారా సురక్షిత, ఉన్నత భవిష్యత్తును నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు.అలాగే, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మరియు బాలలపై లైంగిక వేధింపులపై అవగహన కల్పించారు. బాలలు ఎదుర్కొనే సమస్యలకు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సంప్రదిం చాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓ స్వరూప, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ సంతోష్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు



శంకరపట్నం సెప్టెంబర్ 10 (జనంసాక్షి):తెలంగాణ సా యుధ పోరాట యోధురాలు వీంనారి చాకలి ఐలమ్మకు శంకరపట్నం మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ కె.సురేఖ, ఎస్సై శేఖర్ రెడ్డిలు హాజరై మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య, గంట మహిపాల్, బిపి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డి, ఎమ్ఎచ్ పియస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల సంపత్, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి దుర్శెట్టి నర్సయ్య లతోపాటు రజక సంఘం మండలాధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి క్రాంతి కుమార్, కోశాధికారి రాసమల్ల శ్రీనివాస్, నాయకులు నాంపల్లి శంకరయ్య, కల్లెపల్లి కిరణ్, దండు సమ్మయ్య, నేరళ్ల సంతోష్, పావురాల శ్రీనివాస్, పావురాల సదానందం, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల పోలింగ్ స్టేషన్ ల జకబితా



**నిజాంసాగర్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**రాబోయే స్థానిక ఎలక్షన్ల కు సంబంధించిన పోలింగ్ స్టేషన్ జాబితాలను బుధవారం నాడు విడుదల చేసినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలకు సంబం ధించిన ఓటర్ లిస్టు మరియు జాబితాను పోలింగ్ స్టేషన్ల వారిగా నోటీస్ బోర్డ్ పై ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## భోజన ప్రియులను బొందపెడుతున్న..

# హోటల్ కేఎఫ్‌సీ

### ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలో బండారం బట్టబయలు

### కిచెన్ లో అపరిశుభ్రత, దుర్వాసన తేల్చిన అధికారులు




**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి)** :నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పెద్ద పెద్ద హోటళ్లన్నీ భోజన ప్రియులను బోల్తా కొట్టించేవిధంగా బోర్డులు పెట్టి, అలంకార ప్రాయంగా చూపిస్తూ భోజన ప్రియులను బొంద పెడుతున్నారనే చెప్పాలి. భోజనాలకు వెళ్లిన వారికి కూర్చునేందుకు అలంకరణ చేసిన కుర్చీలు, టేబుళ్ళు వేసి, డ్రెస్ కోడ్ ఉన్న సిబ్బంది వచ్చి మెనూ ఇవ్వగానే అందులో ఉన్న దానిని ఆర్డర్ చేయడంతో దాన్ని తీసుకొని వచ్చి వినియోగదారులకు ఇచ్చి, అయ్యిందనగానే పొడవాటి బిల్లు చేతుల్లో పెట్టి డబ్బులు దండు కోవడమే పని అయ్యింది కానీ ఆ హోటళ్ళలో వంట గదులలో జరిగే బండారాన్ని ఎండగట్టాలంటే అక్కడ నో అడ్మిషన్ అనే బోర్డు పెట్టి హోటల్ యాజమాన్యం రెడీగా ఉంటారు. ఈ విషయాలు ఇలా ఉన్నాయని, గత రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వేణు మాల్ లో గల కే ఎఫ్ సీ హోటల్ లో కుళ్లిపోయిన చికెన్ వచ్చిందంటూ ఓ బాధితుడు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా కే ఎఫ్ సిలో తనిఖీలు చేపట్టారు. ఫుడ్ సేఫ్టీ గెజిటెడ్ ఇన్స్పెక్టర్ సునీత, ఫుడ్ సేఫ్టీ అధికారిని నివిత, విక్రమ్ లు మున్సిపల్ శాఖ ఎం ఎచ్ ఓ, ఇతర అధికారులు నిర్వహించిన సంయుక్త తనిఖీలలో ఊహించని విషయాలు బయటపడ్డాయి. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఇన్స్ పెక్టర్ సునీత మాట్లాడుతూ కే ఎఫ్ సీని తనిఖీ చేయగా కిచెన్ హాల్ బూజు పట్టి ఉందని, అలాగే కిచెన్ లో దుర్వాసన వెదజల్లటం, ఆహార పదార్థాలపై దుర్వాసన రావడాన్ని గమనించడం జరిగిందని, దీనిపై కే ఎఫ్ సీ నిర్వహకులపై అసహనం వ్యక్తం చేశామని అన్నారు. కొన్ని అపరిశుభ్రంగా ఉన్న శాంపిల్స్ ను ల్యాబ్ కు తరలించడం జరుగుతుందని ఫుడ్ సేఫ్టీ గెజిటెడ్ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ సునీత వివరించారు. అలాగే కిచెన్ లో అపరిశుభ్రత వాతావరణం, డ్రైనేజ్ బ్లాక్, చెడు దుర్వాసన లాంటివి వెదజల్లుతున్నాయని ఆమె తెలిపారు. దీనికోసం కె ఎఫ్ సీ నిర్వాహకులకు నోటీసులు సైతం ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కస్టమర్లకు ఇచ్చే లెగ్ పీస్ లలో సగం ఉడికి ఉడికనట్టుగా ఉన్నాయని, వాటిని కూడా ల్యాబ్ కు తరలించడం జరుగుతుందని, 15 రోజుల్లోగాగా కె ఎఫ్ సీ నిర్వహకులు ఈ విషయంపై తమకు పూర్తి నివేదిక అందజేయాలని లేనియెడల తదుపరి చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## సదా శివానగర్ మండలం కేంద్రంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి...






**సదాశివ నగర్ సెప్టెంబర్ 10 ( జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ తెలంగాణ వీర వనిత గారి వర్ధంతిని పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రావు ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతు తెలంగాణ వీరవనిత భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పనిచేసిన వీరనారిమానిగా గుర్తింపు పొందార న్నారు.వెట్టి చాకిరీ చేపించుకునే భూస్వాములకు వ్యతిరేకంగా నిజాం సైన్యం కు వ్యతిరేకంగా పోరాడిన మహిళా నాయకురాలుగా గుర్తింపు పొందారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ తెగువను ధైర్య సహసాలను స్పూర్తిగా తీసుకొని సబ్బండవర్ణాలు ఉద్యమించారని గుర్తు చేశారు. భవిష్యత్తులో బీసీల హక్కుల కోసం కూడా చాకలి ఐలమ్మ పోరాటం ను ఆదర్శంగా తీసుకొని పోరాడి మన హక్కులు సాధించుకోవాలన్నారు.ఈ కార్య క్రమంలో రజక సంఘం మండల నాయకుడు రాజయ్య, మోషన్ పూర్ దత్తన్న, నర్సింలు, రాజయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పేరేమో.. కిరాణా చేసేది.. డ్రగ్స్ రవాణా

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కిరాణా జనరల్ స్టోర్ నిర్వహణ ముసుగులో నిషేధిత మత్తు పదార్థాల దందాను కొనగిస్తున్న విషయం బట్ట బయలైంది. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం గుట్టురట్టు చేశారు. నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ స్వప్న తెలిపిన కథనం ప్రకారం వివరాల ప్రకారం నిజామాబాద్ నగరంలోని గోశాల రోడ్డులో నిషేధిత మత్తుపదార్థం అల్ఫా జోలం రవాణా జరుగుతుందని విశ్వసనీయ సమాచారం అందిందని, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం నగరంలోని గోశాల రోడ్డులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నిజామాబాద్ నగరంలోని కోజా కాలనీ కి చెందిన అబ్దుల్ మాలిక్ దేవాని అనే వ్యక్తి స్కూటీపై వస్తుండగా తనిఖీ చేశారు. అతని స్కూటీ డిక్కీలో నిషేధిత మత్తు పదార్థమైన అల్ఫా జోలం 609 గ్రాముల కలిగిన దానిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, దాని విలువ బహిరంగ మార్కెట్లో ఐదారులక్షలు ఉంటుందని తెలిపారు. సంబంధిత నిషేధిత మత్తు పదార్థాన్ని కృత్రిమ రసాయనాల తయారీ కల్తీకల్లు కోసం ఉపయోగిస్తారని తెలిపారు. అబ్దుల్ మాలిక్దేవాని నగరంలో ప్రొవిజన్ స్టోర్ నిర్వహిస్తున్నట్టు విచారణలో వెల్లడైంది. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు ఆ కోణంలో విచారణ జరుపుతున్నారు. అబ్దుల్ మాలిక్ దేవానిని అరెస్టు చేసి రిమాండ్ పంపుతామని సీఐ తెలిపారు. నిషేధిత మత్తుపదార్థం అబ్దుల్ మాలిక్ దేవాని ఎక్కడినుంచి తీసుకువచ్చి విక్రయాలు చేస్తున్నారని కోణంలో విచారణ జరుపుతున్నట్టు పేర్కొన్నారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రవికుమార్ తోపాటు హెడ్ కానిస్టేబుల్ లు రాజన్న, నారాయణరెడ్డి, కానిస్టేబుళ్లు హామీద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖ మంత్రిని వెంటనే నియమించాలి

- ◆భారతీయ విద్యార్థి మోర్చ అద్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- ◆ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటనకు రాకముందే బకాయిలను విడుదల చేయాలి
- ◆రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్, భారీ ర్యాలీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ విడుదల చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో వేలాది మందితో బుధవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9000 కోట్లపైగా విద్యార్థులకు రావలసిన బకాయిలు పెండింగ్లో ఉన్నాయని. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ కింద రావలసిన డబ్బులు కూడా పెండింగ్లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నోసార్లు మంత్రులకు,ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చిన విడుదల చేస్తామని మాట ఇచ్చి తప్పడం జరిగిందన్నారు. స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండడం వలన కార్పొరేట్,ప్రయివేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు. అలాగే విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం వల్ల విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటన రాకముందే విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని హెచ్చరించారు.లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్,అర్బస్ ఖాన్,జిల్లా ఇన్చార్జి పెరుమాండ్ల బుల్లెట్ చక్రవర్తి, నాయకులు గడ్డం రవి, చిట్యాల లింగం, ప్రసాద్,రాజు, శివకుమార్,మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేట్ ఎస్ హెచ్ ఓ గా ఎన్ రాజు నియామకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
రాజంపేట మండల గణేష్ నిమజ్జన సమయంలో విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం మరియు అలసత్వంగా వ్యవహరించినందుకు గాను రాజంపేట ఎస్.హెచ్.ఓ ఆర్. దత్తాద్రి గౌడ్ ను ఏ ఆర్ హెడ్ క్వార్టర్ కి అటాచ్ చేయడం జరిగింది.ప్రస్తుతం వి ఆర్ లో ఉన్న ఎన్. రాజు ఎస్సై ని రాజంపేట ఎస్.హెచ్.ఓగా అటాచ్మెంట్ ఇవ్వడం జరిగింది.దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హోమ్ గార్డ్ ఎన్. మొగులయ్య 2025 ఆగస్టు 25 నుండి ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరుగా ఉంటూ రాజకీయ కార్యకలాపాలలో స్వయంగా పాల్గొంటున్నారని అందిన నివేదిక ఆధారంగా ఎన్. మొగులయ్యను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది.కామారెడ్డి గణేష్ నిమజ్జన సమయంలో హోంగార్డ్ ఇ. సత్యనారాయణ ను బందోబస్తు డ్యూటీకి నియమించడం జరిగింది. ముఖ్యమైన డ్యూటీ నుండి గైర్హాజరు అయినారనే నివేదిక ఆధారంగా సత్యనారాయణను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది.విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, విధులకు గైర్హాజరు అయిన శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా ప్రతీ ఒక్కరు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,తెలిపినారు.



## ఎంపీటీసీ స్థానాల వారిగా ఓటర్ జాబితా ప్రదర్శన

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10, (జనం సాక్షి)**
ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ స్థానాల వారిగా ఫైనల్ పోలింగ్ స్టేషన్, ఓటర్ జాబితాను నోటీస్ బోర్డ్ పైన ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సలీం పంచాయతీ కార్యదర్శి లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్

## జగిత్యాల కేంద్రంలో ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** బుధవారం జిల్లాకేంద్రంలోని వాణినగర్ లో ప్రభుత్వ ఖానిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని అందుకుగాను సాండ్ బజార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సాండ్ బజార్ ల ద్వారా ప్రజలకు తేలికగా ఇసుక లభిస్తుందని, స్టాక్ పాయింట్ల వద్ద 800 చెల్లిస్తే ఇసుక ఇంటికే వస్తుందని తెలిపారు.అదేవిధంగా ఇసుక దోపిడీని, దళారీ వ్యవస్థను అరికట్టేందుకు సాండ్ బజార్ లు దోహదపడుతాయని తెలిపారు.స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక తరలించడానికి లారీలు అందుబాటులో ఉంటాయని, ఇవి 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ప్రజపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఇదివరకే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాండ్ బజార్ లు ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అవి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు.జగిత్యాల ప్రాంతం వారు సాండ్ బజార్ లను సద్వినియోగం కలెక్టర్ బి. సత్యప్రసాద్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో కోరుట్ల, కథలాపూర్, ఇబ్రహీంపట్నం ఏరియాలో మాత్రమే ఇసుక రీచ్ లు ఉన్నందున జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఇసుక కొనుగోలు చేయడం భారంగా మారిందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ముదున్నర ఎకరాల్లో ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్వంత అవసరలకు ఇసుక ఉపయోగించుకునే వినియోగదారులు స్థానిక ఎమ్మార్వో వద్ద రూ.800 చాలాన రూపంలో చెల్లించి ఇసుక పొందాలని తెలిపారు.రవాణా వాహనాలకు, కూలీలకు అదనపు రూపాయలు వినియోగదారులే చెల్లించాలని తెలిపారు.త్వరలో వెల్గటూర్ మండలంలో ఇసుక బజార్ ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఉచితంగా ఇసుక లభిస్తుందని



తెలిపారు.అనుమతులు లేని ఇసుక అక్రమ రవాణపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి టిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ప్రాజెక్ట్ అధికారి వినయ్, మరియు సంబందిత అధికారులుపాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంగిలే రామారావు...



**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ లోని మారుతి నగర్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్ణాపురం గ్రామంలో జన్మించినటువంటి చాకలి ఐలమ్మ బాల్యవివాహం చేసు కున్నారని, దేశ్ముక్, రజాకారుల అరాచకాలపై ఎదురు తిరిగి పోరాడారన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత అని ఆమె నడిచినటువంటి బాటలోనే నడవాలని,ఆమె ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సలీం, అశోక్, వెంకటేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన క్రీడాలు!

రాయికల్ సెప్టెంబర్ 10(జనం సాక్షి):
రాయికల్ మండలం భూపతిపూర్ లో జరుగుతున్న పాఠశాలల క్రీడల్లో భాగంగా వాలీబాల్, ఖో,కబడ్డీ,క్రీడలు ప్రారంభమయ్యాయి. అని మండల విద్యాధికారి రాఘవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిలు, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం అధ్యక్షుని ఎన్నిక..



**గంభీరావుపేట సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లచ్చుల శ్రీనివాస్ గౌడ్,, బుధవారం రోజు నియమితులయ్యారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. జిల్లాలో గౌడ హక్కులకై సమస్యలకై నిరంతరం పోరాడుతనని గౌడు కులస్తుల ఐక్యత కోసం పోరాడుతానని నాకు ఇంత పెద్ద బాధ్యతలు నా మీద ఉంచినటువంటి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
బిజెపి జిల్లా కార్యాలయంలో బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా సేవా పక్ష్వాడ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సన్నాహక సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిజాం నిరంకుశ పాలన కి వ్యతిరేకంగా నాడు జరిగిన రజాకర్ ఉద్యమం గురించి నేటి తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని అదే విధంగా బూత్ స్థాయిలో జాతీయ జండా ఎగరవేయాలని సూచించారు. అంతే కాకుండా సెప్టెంబరు 17 ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని 15 రోజుల పాటు సెప్టెంబర్ 17 నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు 15 రోజులు సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమలలో గ్రామ, మండల, జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని విజయవాతం చేయాలని సూచించారు.





## ఇసుక కొరత తీర్చాలి

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక అవసరాలకు ఇసుకను అందించాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూషణ్ రమేష్ కార్మిక శాఖ మంత్రి వివేక్ ఆది శ్రీనివాస్ కేకే మహేందర్రెడ్డి లను కోరారు అనంతరం మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మిట్టపల్లి రాజమౌళి, ఎల్లారెడ్డి, కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :**
నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 12న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. పి మధుసూదన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇట్టి ఉద్యోగ మేళాకు భారతి ఆక్స లైఫ్ కంపెనీల వారు ఈ క్రింది ఉద్యోగాల కోసం నియామకాలు చేపడుతారని అన్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ మేనేజర్, ఈ ఉద్యోగాలకు ఏదయినా డిగ్రీ అర్హత కలిగి ఉండాలని, నిజామాబాద్, ఆర్మూర్, బాన్స్ వాడ, బోధన్, కామారెడ్డి ప్రాంతాలలో ఉద్యోగం చేసుకోవచ్చని, కావునా ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం , శివాజీ నగర్, నిజామాబాద్ లో 12వ తేది శు క్రవారం రోజున ఉద్యోగ మేళ ఉదయం 10.30 గం'ల నుండి మధ్యాహ్నం లోపల పాల్గొనగలరని, ఇతర వివరాలకు 9959456793, 9948748428, 6305743423 ఫోన్ ద్వారా సంప్రదించాలని అయన తెలియజేశారు. అభ్యర్థులు తమ రెస్యూమ్, బయో డేటా, ఆదరికార్డు, ఎస్.ఎస్.సీ మెమో, ఫోటో తీసుకురావాలని అయన పేర్కొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రధానోపాధ్యాయుడు షేఖ్ అహ్మద్



**బిచ్కుంద సెప్టెంబర్ 08 (జనంసాక్షి)**
జుక్కల్ నియోజకవర్గంలో గల బిచ్కుంద మండలంలోని ఎల్లారం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అహ్మద్ వివిధ పాఠశాలల్లో డిప్యూటేషన్ పై బోధించి పదవ తరగతి విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం జరిగింది. తన సేవలను గుర్తించినందుకు ఉన్నత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గ్రంథాలయ సొసైటీ చైర్మన్, అదనపు కలెక్టర్ కిరణ్మయి బిచ్కుంద యంఇఓ శ్రీనివాస్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు

మంథని, (జనంసాక్షి) :
భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల కమాన్ పూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు బుధవారం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, పంతకాని విశ్వతేజ, పెద్దపల్లి శ్యాంసుందర్, మట్ట మల్లేష్, కొమ్ము శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా న్యూట్రీషన్ వారోత్సవాల వేడుకలు"

## ముఖ్య అతిథిగా రెనే గ్రూప్స్ ఆఫ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ డైటీషియన్ డాక్టర్ బుర్ర స్ఫూర్తి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** బుధవారం రోజు స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ పోషకాహార వారోత్సవ వేడుకలను "ఆల్ఫోర్స్ న్యూట్రిషన్ నోవా 2025" పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, రెనే గ్రూప్స్ ఆఫ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ డైటీషియన్ డాక్టర్ బుర్ర స్ఫూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యకమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్ర స్ఫూర్తి మాట్లాడుతూ మనం తినే ఆహారం పైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని, మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, ఫైబర్, సూక్ష్మ పోషకాలు అన్నీ ఉండేలా చూసుకోవాలని, వివిధ రకాల ఇన్ఫెక్షన్లు , రోగాలను తరిమి కొట్టేందుకు, రోగనిరోధక వ్యవస్థ, ప్రోటీన్లు, లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు, ఫైబర్స్, విటమిన్





లపై ఆధారపడి ఉంటుందని, ఇవి శరీరానికి పుష్కలంగా అందితేనే, రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 7వ తేది వరకు జాతీయ పోషకాహార వారోత్సవాలను, దేశ ప్రజలలో పోషకాహారం , ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేందుకు పాటించాల్సిన విషయాలను నేర్పించేందుకు విద్యార్థినుల ద్వారా వివిధ ప్రదర్శనా కార్యక్రమాలను , అవగాహన శిక్షణ తరగతులను నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు వేడుకలలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ముఖ్య అతిథి డైటీషియన్ డా.బి స్ఫూర్తి లతో పాటు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, న్యూట్రిషన్ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు

## యూరియా బస్తాలను దశలవారీగా మండలంలోని పిఎసిఎస్ ల కు పంపిస్తాం

## హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత



**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** జమ్మికుంట మండలం లోని మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని హైదరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి గుండా సునీత సందర్శించి యూరియా అమ్మకాల సరళని సమీక్షించారు.యూరియా బస్తాలను దశలవారీగా మండలంలోని పిఎసిఎస్ కు అందించడం జరుగుతుందని రైతులు అధైర్యపడవద్ద ని కోరారు.మన గ్రోమోర్ ఎరువుల దుకాణం లో వేచి ఉన్న రైతులకు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరిస్తూ "నానో యూరియా" వైపు మొగ్గు చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరన అధికారి రాజేష్, అచ్చుత్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు శంఖుస్థాపన

## 15లక్షల సుడా నిధులతో పనులు ప్రారంభించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రవేశం ముందు గల జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సుడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... పదిహేను లక్షలు సుడా నిధులతో సుందరీకరణ పనులు బుదవారం రోజు ప్రారంభించామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం లో శ్రీధర్ బాబు మంత్రిగా పూలే విగ్రహం ఏర్పాటుకు మంజూరు ఇచ్చారని విగ్రహం చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు ఎండి చాంద్, మల్లికార్జున్, వరాల నర్సింగం, అస్థాపురం తిరుమల, లత, సుతారి లచ్చన్న, నాగి అశోక్, స్వప్న, శ్రీధర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్, వెంకన్న, బూర్గుపల్లి రవీందర్, పిట్టల నర్సయ్య, పిఎల్. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. నరేందర్ రెడ్డి కి

# ప్రతిష్టాత్మక అవుట్స్టాండింగ్ ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేటర్ అవార్డు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడం ద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించవచ్చని, వారిని అన్ని రంగాలలో రాణింపచేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్–టెక్నో పాఠశాలలో వారికి ప్రముఖ సంస్థ అయినా ఇండియన్ స్కూల్ అవార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే ప్రతిష్టాత్మక అవార్డును పొందిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 35 సంవత్సరాలుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు చాలా విశిష్టంగా ఉత్తమంగా విద్యారంగా అభివృద్ధికై సేవలను అందించడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతూ ప్రతిష్టాత్మకమైన ఐఐటిలలో, ఐఐఎంలలో, ఎన్ఐటిలలో, ఎయిమ్స్ లలో, ప్రఖ్యాత మెడికల్ కళాశాలలో , సివిల్ సర్వీసెస్ లో సీట్లు సాధిస్తున్నారని వారు చెప్పారు. ముఖ్యంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల పాత్ర చాలా అత్యుత్తమైనదని ప్రధానంగా విద్యారంగంలో, క్రీడారంగంలో అగ్రగామిగా ఉండడమే కాకుండా విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపుతూ పలు విజయాలకు వేదిక అవుతున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు అల్ఫోర్స్ విద్యాసంస్థలకు అనేక అంతర్జాతీయమ, జాతీయ స్థాయి పురస్కారాలు రావడం వాటి విద్యా



విధానానికి ఒక్క గొప్ప ప్రశంశాన్ని గుర్తు చేస్తూ, ఢిల్లీకి చెందిన ప్రముఖ సంస్థ అయినా ఇండియన్ స్కూల్ అవార్డ్స్ , వరల్డ్ ట్రేడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హైదరాబాద్ లో సంయుక్తంగా ప్రధానం చేయడం జరిగిందని, అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ అవార్డు బాధ్యతను పెంచినదని రానున్న రోజుల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు మరిన్ని అత్యుత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి గొప్ప మార్గదర్శకమని హర్షం వ్యక్తం చేశారు. వారికి అవార్డు రావడం పట్ల జిల్లాలోని పలు విద్యాసంస్థల యజమాన్యాలు, విద్యార్థి సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యాసంస్థల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భౌతిక కాయానికి నివాళర్పించిన ఏ ఎమ్ సి చైర్మన్ కూన గోవర్ధన్

**మెట్ పల్లి, సెప్టెంబర్ 10,(జనం సాక్షి)** వేంపేట గ్రామానికి చెందిన న్యాయవాది, మాజీ సర్పంచ్ మారంపెల్లి శ్రీనివాస్ మంగళవారం మెట్ పల్లి పట్టణ శివారులోని బిసి హాస్టల్ వద్ద ఆక్సిడెంట్ లో మరణించగా వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ వారి తో పాటు మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,కల్లెడ గంగాధర్,సమల గంగాధర్,కోరే రాజ్ కుమార్,కోట మహేష్ తదితరులు ఉన్నారు.



## జిల్లా కోర్టు

# స్థల మార్పు

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** జిల్లా కోర్టుతో పాటు కోర్టు కాంప్లెక్స్ లో కొనసాగుతున్న పలలు కోర్టులను అద్దె భవనంలోకి మార్చుతున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతున్నందున ఈనెల 15వ తేదీ నుంచి మార్పు జరుగుతున్నట్లు తెలిపారు. సీనియర్ సివిల్ కోర్ట్, జూనియర్ సివిల్ కోర్ట్ ,అదనపు జూనియర్ సివిల్, జడ్జి కోర్ట్, అంబేద్కర్ విగ్రహం తెలిపారు. సెషన్ కోర్టు సముదాయంలో పనిచేస్తాయని ఆ ప్రకటన లు తెలిపారు.

# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మంథని, (జనంసాక్షి) :** వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం మంథని లోని ఐలమ్మ విగ్రహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో రాష్ట్రంలో మహనీయులను గౌరవించని, వారి పోరాట స్పూర్తిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయని పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీనేనని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో మహనీయులను వెలికి తీస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి కనీసం విగ్రహాన్ని శుభ్రం చేయలేదన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు మహనీయులపై ఎలాంటి భావన ఉందో అర్థం అవుతుందన్నారు. మహనీయుల వర్ధంతి జయంతులను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొప్ప నిర్వహించడంతో పాటు వారి చరిత్రను చాటి చెప్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఏఐటీయుసి లో చేరిన సింగరేణి ఆర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు..

### కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన ఏఐటీయుసి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ఏఐటీయుసి లో చేరారు. బుధవారం ఏఐటీయుసి ఏరియా వర్క్ షాప్ డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి ఆద్వర్యంలో జరిగిన చేరికల కార్యక్రమం లో ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరేల్లి పోషం లు పాల్గొని వారికి ఏఐటీయుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటీయుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయుసి మాత్రమే నని వారు పేర్కొన్నారు. కొన్ని యూనియన్ లు, మా వ్యతిరేకులు ఏఐటీయుసి కార్మికుల కు చేసిన సేవలను ఓర్వలేక మారుపేర్లు, విజిలెన్స్ కేసుల బాధితుల సమస్య ను అడ్డం పెట్టుకొని ఏఐటీయుసి ఆఫీస్ ముందు ధర్నాలు చేయించి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వ యూనియన్ లకు వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా నిరంతరం కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఏఐటీయుసి పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఎఐటియుసి లో చేరిన ఉద్యోగులను వారు అభినందించారు. ఏఐటీయుసి లో చేరిన వారిలో ఎలక్ట్రీషియన్ లు రవి కుమార్, మాతంగి రాంచందర్, శ్యాంసుందర్, శ్రీనివాస రెడ్డి, రమేశ్, రాజనర్స్, ఫిట్టర్ లు హుస్సేన్ ఇస్మాయిల్, కత్తెరసాల, వెల్డర్ లు సాయి చరణ్, టి.శ్రీనివాస్, జనరల్ అసిస్టెంట్ ఏ.అంజయ్య లు ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు దొంత సాయన్న, బి.శ్రీరాములు, గుర్రం ప్రభుదాస్, దాసరి అనిల్, ఊరడి అంజయ్య, నక్క రాజాలు, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు తదితరులు పాల్గొన్నారు.



## విధులు బహిష్కరించిన ఖని న్యాయవాదులు

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఈనెల 8వ తారీఖున మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు సురేష్ బాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు ఎండి జహీర్ అలీ మరియు మంగళవారం ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు మనోజ్ పై జరిగిన దాడులను నిరసిస్తూ ఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం విధులను బహిష్కరించారు . దీంతో గోదావరిఖని లో ని అదనపు జిల్లా ,సబ్ ,3 మున్సిఫ్ కోర్టులలో విధులు స్తంభించాయి.ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు తౌటం సతీష్,సంజయ్ కుమార్,దేశెట్టి అంజయ్య,గోపాల్ రెడ్డి ,ముచ్చకుర్తి కుమార్,ఎండీ .ఉమర్ తో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఐ-టెన్షన్స్ వైర్లు క్లియర్ చేస్తున్నాం..

### - ప్రజలు సహకరించాలి..

### - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు..




గోదావరిఖని, జనంసాక్షి :
జిఎం ఆఫీస్ చౌరస్తా.. బి గెస్ట్ హౌస్ చౌరస్తా వద్ద ఉన్న హై టెన్షన్ వైర్లు క్లియర్ చేయడం జరుగుతుందనీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు. 11వ తేదీన ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మున్సిపాలిటీ చౌరస్తా నుండి మంచిర్యాలకు వెళ్లే భారీ వాహనాలు మళ్లించడం జరిగిందన్నారు.మంచిర్యాల నుండి వచ్చే ఆర్టీసీ బస్సు లు మిలీనియం క్వార్టర్స్ క్రాస్ నుండి ఫైంక్లైన్ చౌరస్తా గాంధీ చౌరస్తా మున్సిపల్ చౌరస్తా ఆర్టీసీ బస్టాండ్ వరకు రాగలరు. లారీలు భారీ వాహనాలు ఫ్లైఓవర్ కింది నుంచి ఓసిపి-4 పోయే దారి గుండా వెళ్లి మేడిపల్లి చౌరస్తా నుండి హైవే రోడ్డు ఎక్కగలరు. కరీంనగర్ నుండి మంచిర్యాలకు వెళ్లే టూ వీలర్, మరియు ఫోర్ వీలర్ వెహికల్స్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు నుంచి గంగానగర్ ఫ్లైఓవర్ వరకు మంచిర్యాల వెళ్లగలరు. ప్రజలు సహకరించగలరని మనవి.



## ఎంఈవోకు సన్మానం

**రామడుగు(జనంసాక్షి):**
రామడుగు ఎంఈవో రంగనాథశర్మను మండలంలోని ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ బుధవారం ఘనంగా సన్మానినంచారు. గోపాల్రావుపేట హెచ్ఎంగా, ఎంఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన అంబటి వేణుకుమార్ ఆగస్టులో ఉద్యోగ విరమణ పొందగా రుద్రారం హైస్కూల్ హెచ్ఎం రంగనాథశర్మకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. నూతన ఎంఈవోగా విధుల్లో చేరిన రంగనాథశర్మను ట్రస్మా మండల అధ్యక్షుడు, విన్నర్స్ స్కూల్ కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్, సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ కిరణ్, ప్రగతి హైస్కూల్ డైరెక్టర్స్ మునీందర్, శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలను కాపాడే పోలీసులా ? హింసించే కాంగ్రెస్ కార్యకర్తలా ?

### పోలీసుల తీరుపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**ఆర్మూర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలో యదేచ్ఛగా పోలీసుల ఆరాచకాలు కొనసాగుతున్నాయని,కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారి కాంగ్రెస్ సేవలో తరిస్తున్నారని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు.యువకులు పెద్దఎత్తున డీజేలలో మళ్లీ కేసీఆరే రావాలి,.కారే రావాలి..అని పాటలు వింటూ డ్యాన్స్ లు చేస్తే వారిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారన్నారు.దళిత యువకుడు రోహిత్ ను పోలీసులు అక్రమంగా నిర్బంధించి రెండు రోజులుగా చిత్రహింసలు పెడుతున్నారని చెప్పారు.ప్రజలను కాపాడే పోలీసులా? హింసించే కాంగ్రెస్ కార్యకర్తలా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసు నిర్బంధంలో ఉన్న రోహిత్ ను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.రోహిత్ అక్రమ నిర్బంధంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని,మానవ హక్కుల కమిషన్ కు,ఎస్సీ కమిషన్ కు పిర్యాదు చేస్తామని జీవన్ రెడ్డి తెలిపారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేట మండలంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జీనుక కరుణాకర్, ఉపాధ్యక్షుడు పొన్నం పర్శరాములు, కార్యదర్శి. జీనుక వెంకటి, మండల అధ్యక్షుడు చెక్కపెల్లి చెంద్రయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేట మండలంలోని కనగర్తి జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గోలి రాధా కిషన్, అరుకాల బాలిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, హెచ్ఎంలు వినోద్ కుమార్, నర్సయ్య, రమణ రెడ్డి, ఏఏపీ చైర్మన్ సంపూర్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భూమి రెడ్డి, డైయిరీ చైర్మన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీలో నాలుగు వాహనాలు సీజ్

### ఎంవిఐ రాహుల్ కుమార్



**ఆర్మూర్,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మోటార్ వాహనాల అధికారి రాహుల్ కుమార్ వాహనాల తనిఖీలు మంగళవారం నిర్వహించారు. వాహనాల తనిఖీలో మూడు నెలల నుండి టాక్స్ చెల్లించని వాహనాలను, ఫిట్నెస్ లేని, సరైన ధ్రువపత్రాలు లేని నాలుగు వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణలో ఉన్న మోటార్ వాహన అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడపవద్దని చెప్పారు. మైనర్లు వాహనాల తనిఖీల్లో పట్టుబడితే రూ. 25 వేల జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష, రెండు సంవత్సరాలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు.వాహనదారులు లర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలకు ఆన్లైన్ సేవలు వినియోగించుకోవాలన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఇట్టి సేవలు ఉపయోగించుకోవాలన్నారు.

జనంసాక్షి



## ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40,వ వర్ధంతి వేడుకలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు నిటూరి. శ్రీనివాస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, నిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పేరును పెద్దపల్లి జిల్లాకు పెట్టాలని ఈ సందర్భంగా,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా చాకలి ఐలమ్మ 1895 లో తెలంగాలో వరంగల్ జిల్లా గుండ్రపత్తి గ్రామంలో ఆమె పుట్టారు ఆమె పేదరికం లో సాధారణ మహిళలుగా ఉన్నారు. అప్పుడు ఉన్న పెత్తందార్ల, యొక్క దౌర్జన్యానికి అక్కడున్న రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అప్పట్లో వెలమ దొర ఆమె భూమిని ఆక్రమించాడు. ఐలమ్మ వెని తిరగకుండా పోరాటం చేసి తన భూమిని కాపాడుకుంటూ అక్కడున్న రైతాంగా ఆదర్శవంతరాలుగా నిలిచింది. అప్పుడు ఒక మహిళ వచ్చి పోరాటం చేయడం అంటే ఆమె ధైర్యం స్ఫూర్తి పోరాటం అని సూక్తులు ఆయుధాలుగా చేసుకొని పోరాడిన వీర వనిత వీర మహిళ చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి అణచవేత కోసం పోరాడి న యోధురాలే ఈ చాకలి ఐలమ్మ. చాకలి ఐలమ్మ1989 మరణించడం జరిగింది. ఈరోజు మనం చూసుకుంటే రజకులు వీర మహిళలుగా అభివృద్ధి చెంది రజకుల పైన జరుగుతున్నటువంటి దాడులేవైతే ఉన్నాయో వాటిని ఖండించే విధంగా ఇలాంటి చాకలి ఐలమ్మ లాగా వీర మహిళలై ఒక చరిత్ర సృష్టించాలని మన రజక కులాన్ని చూస్తేనే మాట్లాడితేనే భయపడే ఒక ధైర్యాన్ని మన సోదరి సోదరీమణులకు ఉండాలని ప్రత్యర్థుడు ఎంత బలమైన వాడైనా కావచ్చు రజక అనే పదం వింటే వాడు వెన్నెల్లో వణుకు పుట్టేలాగా మన బిడ్డలు బావి భవిష్యత్తు తరాలకు ఒక చరిత్ర తిరగరాయాలని కోరారు. నిట్టూరి అంజయ్య మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ మా రజక కులాల్లో పుట్టడం మేము ఎంత గర్వ పడుతున్నామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్.. పట్టణ అధ్యక్షులు. నిట్టూరి రాజేశం.. మాజీ పట్టణ అధ్యక్షులు నిట్టూరి మైసయ్య.. మరియు నిట్టూరి అంజయ్య.. కొత్తకొండ శ్రీనివాస్,నిట్టూరి దీపక్,నిట్టూరి కృష్ణ,తోటపల్లి సంతోష్,నిట్టూరు ఓదల్,నిట్టూరు అశోక్,నిట్టూరు పోషాలు, నిట్టూరి గణేష్, నిట్టూరి సతీష్,నిట్టూరి శ్రీనివాస్, నిట్టూరి గణేష్,నిట్టూరి శంకర్. తోటపల్లి ప్రశాంత్,పెద్దపల్లి రాజు,నిట్టూరు ప్రవీణ్,చాతల శివ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

- తాను చదివిన స్కూల్ సందర్శన మరువలేనిది
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాను చదువుకున్న అప్పన్నపేట పాఠశాల ఈ స్థాయికి తెచ్చిందని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలను మననం చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని, విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యారంగం పటిష్టానికి పని చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికై మొదటిసారి తాను చదువుకున్న పాఠశాలకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కొమురయ్య ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.






## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక
## వీర వనిత చాకలి ఐలమ్మ

- అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, బి.సి., కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ
## - మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) : తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 40 వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని,మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి, ముఖ్య కూడలిలో గల చాకలి ఐలమ్మ విగ్ర హానికి, పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం మాట్లాడుతూ, తెలంగాణ లో అప్పటి పరిస్థితుల్లో ఐలమ్మ వీర వనిత గా నిలిచి ఉద్యమించారని ఐలమ్మ ఉద్యమానికి పలువురు ఆకర్షితులై ఆమెను ఆదర్శంగా తీసుకున్నారని కొనియాడారు.తొలి భూ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచి ఉద్యమించిన గొప్ప వనిత ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, సిబ్బంది నల్ల శ్రీనివాస్, శివ, న్యాతరి రాజకుమార్, శ్రావణ్, వెంకటేష్, రమేష్, కృష్ణ, వినోద్, తో పాటుమున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ అస్థిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

**రామడుగు(జనంసాక్షి):**
తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని త్యాగాన్ని పోరాటాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్దంతి సందర్భంగా గోపాల్‌రావుపేట గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పైండ్ల హనుమంతు, సంఘం నాయకులు లింగంపల్లి అంజయ్య, పైండ్ల తిరుపతి, పున్న కనకయ్య, పైండ్ల శ్రీనివాస్, పైండ్ల మధు , పైండ్ల రామచంద్రం, పైండ్ల మల్లేశం, పైండ్ల చంద్రయ్య, జగిత్యాల జిల్లా రజక సంఘం నాయకులు లింగంపల్లి రాజేశం ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సంస్థాగతంగా బీఎస్పీ బలోపేతం కోసం పని చేయాలి



**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
సంస్థాగతంగా బలోపేతానికి పార్టీ శ్రేణులు పని చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న రాజనర్సయ్య మాట్లాడుతూ పార్టీ నిర్మాణ పనివిధానం, సెక్టార్, బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు కోసం నాయకులు నియోజకవర్గల వారీగా కార్యాచరణ రూపొందించి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. భూస్వాముల, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికార వెట్కపు అడుగులు వేయాలని సూచించారు. రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయని విమర్శించారు. అనంతరం చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాం పెల్లి బాబు, మంథని అసెంబ్లీ ఇంచార్జి జనగామ రవికుమార్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, రామగుండం అ సెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య, ప్రధాన కార్యదర్శులు మార పెల్లి రవికుమార్, సాతురి అనిల్, నాయకులు బోయిని, ఇరుగురాల సదానందం, కోటపర్తి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :**
తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. .ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక,మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగంగా కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళ తనను స్ఫూర్తిని తీసుకొని తెలంగాణ సాయుధ పోరాట వహిత, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనితను, చాకలి ఐలమ్మని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మహిళ అన్ని రంగాల్లో ముందంజగా ఎదగాలను ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏం ఏ సమద్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శారద మరియు ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# గురుకులాల సమస్యలపై ప్రశ్నించినందుకు బిఆర్ఎస్వి నాయకుల పై అక్రమ కేసులు

◆ గురుకుల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించినందుకు ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు భయపడేది లేదు

◆ రాజోజుల శివకుమార్ బి ఆర్ఎస్ వి.మాజీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** రాష్ట్రంలో గురుకుల విద్యాలయాలలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం కోసం బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల బడిబాట కార్యక్రమం ద్వారా గురుకులాల సందర్శన కోసం వెళ్ళినప్పుడు సుల్తానాబాద్ పట్టణంలోని టీజీ ఎస్ డబ్ల్యూ గురుకుల బాలుర కళాశాల వసతి గృహం వద్ద అక్రమంగా అరెస్టు చేసి రాజోజుల శివకుమార్,చుక్క శ్రీనివాస్ , నాయిని అన్వేష్ , ఐత సాయి ల పై కేసులు నమోదు చేయడం జరిగింది.ఆ కేసులో భాగంగా బుధవారం,సుల్తానాబాద్ కోర్టులో హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా రాజోజుల శివ కుమార్ బి ఆర్ఎస్ విరాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గురుకుల బాట పెద్దపెల్లి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గాలికి వదిలేసిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ సూచనల మేరకు గురుకుల బడిబాట కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గురుకుల వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల సందర్శనకు వెళ్ళినప్పుడు ఎక్కడికి అక్కడ పోలీసులతో అడ్డుకుంటూ అక్రమంగా అరెస్టు చేసి మాపైన అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారు.అక్రమ కేసులు పెట్టి మమ్ములను ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అప్పటినుండి నేటి వరకు గురుకులాల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా గురుకులాల్లో పాముకాటుకు విద్యార్థులు చనిపోతే , ఫుడ్ పాయిజన్లు అయితే కనీసం కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు గురుకులాలను సందర్శించి విద్యార్థులకు ధైర్యం చెప్పి చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఓదార్పు ఇవ్వకుండా విద్యాశాఖను రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది.జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకులలో వరుసగా పాముకాటుకు ఇద్దరు విద్యార్థులు చనిపోతే ఏదో వచ్చమా అన్నట్టుగా మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చి సందర్శించి మాత్రమే వెళ్లారు.అక్కడ ఉన్న విద్యార్థులకు ధైర్యం చెప్పలేదు తల్లిదండ్రులకు భరోసా ఇవ్వలేదు ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీ , బడుగు బలహీన వర్గాల పిల్లలను చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆ కుట్రలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేటి వరకు కూడా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యాశాఖను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు.ఎక్కడ ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమీక్షలు నిర్వహిస్తూ ఉంటున్నారు.ఆ సమీక్షల ఫలితం శూన్యం రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులు దోపిడీకి గురవుతున్న పేద విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలు చెప్పుకోవడానికి విద్యాశాఖ మంత్రి లేడు ముఖ్యమంత్రి ని కలుద్దాం అంటే కలవనివ్వరు మరి అలాంటప్పుడు విద్యార్థుల సమస్యలను పరిష్కరించేది ఎవరు..? విద్యాశాఖ మీద కనీస అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి ప్రవర్తించడం విద్యార్థులను అవమానించడమే మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీ విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా లేదు పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు 10,000 లేదు ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు 15,000 లేదు ,డిగ్రీ పాసైన విద్యార్థులకు 25,000 లేదు ,పీజీ పాసైన విద్యార్థులకు లక్ష లేదు ,ఎంఫీల్, పిహెచ్డి పాసైన విద్యార్థులకు 5 లక్షలు లేదు ,18 సంవత్సరాలు నిండిన మహిళ విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు లేవు ,యూత్ కమిషన్ ఏర్పాటు చేసి వడ్డీ లేకుండా 10 లక్షల రుణం లేదు ,ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి కింద ప్రతినెల 4000 లేవు ,విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ లేదు ,ఇలా చెప్పుకుంటూ పోతే మీరు ఇచ్చిన హామీలు అమలు చేయడం చాతకాదు.ఫీజు రీయింబర్స్మెంట్ రాక డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్ల కోసం కళాశాలకు వెళ్తే వారి వద్ద నుండి కళాశాలలో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను ఇబ్బందులు గురిచేస్తున్నారు. మీరు వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం.కానీ విద్యార్థి నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నెలకొన్న విద్యార్థి సమస్యలను పరిష్కరించి విద్యాశాఖ మంత్రిని నియమించేంతవరకు కూడా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని బిఆర్ఎస్వి పక్షాన డిమాండ్ చేస్తున్నాం.





# బిజెపి ఆధ్వర్యంలో సి.పి.రాధాకృష్ణన్ విజయోత్సవ

**బిజెపి ఆధ్వర్యంలో సి.పి.రాధాకృష్ణన్ విజయోత్సవ వేడుకలు**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ఎన్డీఏ కూటమి బలపరచిన అభ్యర్థి సిపి.రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఆధ్వర్యంలో,విజయోత్సవవేడుకలు భారీ బాణాసంచాలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం,బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి అభ్యర్థి సిపి.రాధాకృష్ణన్ ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి గారిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగిందన్నారు.సిపి రాధాకృష్ణన్ తమిళనాడు వాసి అని వారు 16ఏళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్ లో చేరీ కష్టపడి పని చేసి తెలంగాణ గవర్నర్ గా నియామకం కావడం జరిగిందన్నారు. బీజేపీ బీసీ బిడ్డను అభ్యర్థిగా నియమిస్తే కాంగ్రెస్ అగ్రవర్ణాల కుటుంబం నుంచి వచ్చిన సుదర్శన్ రెడ్డిని నియమించడం జరిగిందన్నారు. బీసీల వెంట బిజెపి ఉన్నదని ప్రజలు గుర్తించాలన్నారు. అంతేకాకుండా,కాంగ్రెస్ వైఖరి పై బీసీలకు అన్యాయం పై మొ సలి కన్నీరు కాస్తూతుందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి విజయం సాధిస్తుందని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి సీనియర్ నాయకులు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, నాగుల మల్యాల తిరుపతి, కందునూరి తిరుపతి, చిట్టవేణి సదయ్య, కూకట్ల నాగరాజు, వనజ, భాగ్యలక్ష్మి, మాటూరి వెంకటస్వామి, కార్యకర్తలు, అభిమానులు, మహిళా మోర్చా నాయకురాలు, యువ మోర్చా నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, దళిత మోర్చా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల మల్కాజ్ గిరి కోర్టు సీనియర్ అడ్వకేట్, మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు సురేష్ బాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు ఎండి జహీర్ అలీ లపై దాడులను ఖండిస్తూ నిరసనగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, తమ విధులలో భాగంగా నోటీసలు ఇచ్చేందుకు వెళ్తున్న న్యాయవాదులపై ప్రత్యర్థులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. న్యాయవాదులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయ వాదులు ఆవుల లక్ష్మీరాజం, పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి, భూసారపు బాల కిషన్ ప్రసాద్, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.






# ఎంపీటీసీ జెడ్పిటిసి ఫైనల్, ఓటర్ లిస్టు, జాబితా ప్రచురణ

## ఎంపీడీవో దివ్య దర్శన్ రావు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్డ్ మేరకు, ఎంపీటీసీ,జెడ్పిటిసి స్థానాలకు కు సంబంధించిన ఫైనల్ ఓటర్ లిస్టు తో పాటు, ఫైనల్ పోలింగ్ స్టేషన్ల వివరాలు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ, కార్యాలయలలో ప్రదర్శించడం జరిగిందనీ ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు. ఫైనల్ ఓటర్ లిస్ట్ మేరకు, సుల్తానాబాద్ మండలంలో మొత్తము ఒక జడ్పిటిసి 13 ఎంపీటీసీ స్థానాలు న్నాయన్నారు.13 ఎంపీటీసీ స్థానాల్లో పురుషులు. 19227 స్త్రీలు 19973 మొత్తము 39,200 మంది ఓటర్లున్నట్లు పేర్కొన్నారు.13 ఎంపీటీసీ స్థానాలలో మొత్తము 74 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు ఎంపీడీవో దివ్యదర్శనరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయసాధన కోసం కృషి చేయాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :** భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మనీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు కొనియాడారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేయడంతో పాటు, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ, చాకలి ఐలమ్మగా గుర్తింపు పొంది,తెలంగాణ ఉద్యమకారిణి వీరవనితగా.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాతగా, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలిచాకలి ఐలమ్మ అని పోరాటాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్, రఫిక్, న్యాతరి,దేవేందర్ కుమార్, సుల్తానాబాద్ మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 10, (జనంసాక్షి) :
అనాటి పరిస్థితుల్లో దొరలకు, పెత్తందారులకు ఎదురొడ్డి పోరాటం చేసిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పలువురికి ఆదర్శమని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, తెలంగాణ ఉద్యమనాయకులు అందె సుభాష్ లు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తోట ఆగయ్య, షేక్ సాబేరా బేగం, దొమ్మాటి నర్సయ్య, అందె సుభాష్ లు మాట్లాడుతూ ఆనాడు భూస్వాములను, పెత్తందారులను ఎదిరించిన తెలంగాణ వీరవనిత, ధీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. తాడిత పీడిత వర్గాల కోసం పోరాడి తమ భూములు తమకే కావాలని మేము పండించిన పంట మాకే కావాలని పీడిత వర్గాల తరుపున పోరాడి అన్యాయాన్ని ఎదిరించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు. చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు కంచర్ల నర్సింహులు, మండల గౌడ సంఘ అధ్యక్షులు గంట కార్తీక్‌గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బందారి బాల్‌రెడ్డి, నంది కిషన్, మేగి నర్సయ్య, పుల్లయ్యగారి తిరుపతిగౌడ్, గంట బుచ్చాగౌడ్, ఎలగందుల నరసింహులు, చెన్నిబాబు, అంతేర్పుల గోపాల్, మెండె శ్రీనివాస్ యాదవ్, రాజేష్, మాజీ ఏఎంసి డైరెక్టర్ పెద్దూరి కిష్టయ్య, రజక సంఘం ప్రతినిధులు, గొల్లపల్లి సురేష్‌లు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 10(జనంసాక్షి) :
రెండు రోజులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా సాగుతున్న సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు బుధవారం ముగిసాయి. సుల్తానాబాద్,ఓదెల,జూలపల్లి, ఎలిగేడు మండలాల నుండి 800 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వాలీబాల్,కబడ్డీ ఖో ఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులకు పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని, సుల్తానాబాద్ మండలానికి పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారని, గెలుపొందిన క్రీడాకారుల అభినందిస్తూ విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఏదో ఒక క్రీడపై ఆసక్తి పెంచుకొని శ్రద్ధతో పాల్గొంటే ఆ క్రీడలో రాణించగలుగుతారని పేర్కొన్నారు. క్రీడల్లో పోటీతత్వంతో పాల్గొనాలని సూచించారు. నేటి ఓటమి భవిష్యత్తులో గెలుపుకు నాందిలాంటిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీర్ శెట్టి తిరుపతి, సుల్తానాబాద్ జోనల్ కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, సంధ్య, శ్రీవాణి, ఆసియా, వెంకటేష్, శ్రీకాంత్, సదానందం, శ్రీనివాస్, సత్యం, ఇక్బాల్, ప్రవీణ్, అజ్జు, సునీత, సరోజ, స్వరూప, వెంకటలక్ష్మి, రాజేందర్, హరికృష్ణ, స్వప్న, ప్రణయ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఈవోకు సన్మానం

రామడుగు(జనంసాక్షి):
రామడుగు ఎంఈవో రంగనాథశర్మను మండలంలోని ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ బుధవారం ఘనంగా సన్మానించారు. గోపాల్రావుపేట హెచ్ఎంగా, ఎంఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన అంబటి వేణుకుమార్ ఆగస్టులో ఉద్యోగ విరమణ పొందగా రుద్రారం హైస్కూల్ హెచ్ఎం రంగనాథశర్మకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. నూతన ఎంఈవోగా విధుల్లో చేరిన రంగనాథశర్మను ట్రస్మా మండల అధ్యక్షుడు, విన్నర్స్ స్కూల్ కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్, సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ కిరణ్, ప్రగతి హైస్కూల్ డైరెక్టర్స్ మునీందర్, శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలను కాపాడే పోలీసులా ? హింసించే కాంగ్రెస్ కార్యకర్తలా ?

## పోలీసుల తీరుపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):
ఆర్మూర్ పట్టణంలో యదేచ్ఛగా పోలీసుల ఆరాచకాలు కొనసాగుతున్నాయని,కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారి కాంగ్రెస్ సేవలో తరిస్తున్నారని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. యువకులు పెద్దఎత్తున డీజేలలో మళ్లీ కేసీఆరే రావాలి,.కారే రావాలి..అని పాటలు వింటూ డ్యాన్స్ లు చేస్తే వారిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారన్నారు.దళిత యువకుడు రోహిత్ ను పోలీసులు అక్రమంగా నిర్బంధించి రెండు రోజులుగా చిత్రహింసలు పెడుతున్నారని చెప్పారు.ప్రజలను కాపాడే పోలీసులా? హింసించే కాంగ్రెస్ కార్యకర్తలా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసు నిర్బంధంలో ఉన్న రోహిత్ ను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.రోహిత్ అక్రమ నిర్బంధంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని,మానవ హక్కుల కమిషన్ కు,ఎస్సీ కమిషన్ కు పిర్యాదు చేస్తామని జీవన్ రెడ్డి తెలిపారు.




# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 10, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు నువ్వూరి దేవేందర్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు రావడంతో బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్వే పల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై బహుమతి పొంది తమ గ్రామానికి దేవేందర్ మంచి పేరు తీసుకురావడం జరిగిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పందిళ్ల శిరిష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిట్టిపల్లి బాలయ్య, మాజీ ఎంపిపి పిల్లి రేణుక, ఇంద్రారెడ్డి, కిషన్, బాలగౌడ్, సిరిసిల్ల సురేష్, గురుస్వామి, శ్రీనివాస్, కృష్ణహరి, పెద్దవేణి శ్రీనివాస్, శంకర్, అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలో నాలుగు వాహనాలు సీజ్

## ఎంవిఐ రాహుల్ కుమార్

ఆర్మూర్,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):
ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మోటార్ వాహనాల అధికారి రాహుల్ కుమార్ వాహనాల తనిఖీలు మంగళవారం నిర్వహించారు. వాహనాల తనిఖీలో మూడు నెలల నుండి టాక్స్ చెల్లించని వాహనాలను, ఫిట్నెస్ లేని, సరైన ధ్రువపత్రాలు లేని నాలుగు వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణలో ఉన్న మోటార్ వాహన అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడపవద్దని చెప్పారు. మైనర్లు వాహనాల తనిఖీల్లో పట్టుబడితే రూ. 25 వేల జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష, రెండు సంవత్సరాలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు.వాహనదారులు లర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలకు ఆన్లైన్ సేవలు వినియోగించుకోవాలన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఇట్టి సేవలు ఉపయోగించుకోవాలన్నారు.

